ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత



నవతెలంగాణ-దుబ్బాక

అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్టు ఎస్ఐ వీ.గంగరాజు తెలిపారు. శనివారం దుబ్బాక పోలీసు స్టేషన్ లో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం, పోతుగల్ గ్రామాలకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు పెంటం రమేష్,ేకసుగాని సురేష్ దుబ్బాక మండలంలోని పెద్దచీకోడు, కమ్మర్‌పల్లి గ్రామాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తమ సిబ్బంది బిక్షపతి, అశోక్,శ్రీనివాస్ లతో కలిసి పట్టుకున్నామని అన్నారు. ఇసుక రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలు వారివద్ద లేనందునా ట్రాక్టర్ల యజమానులు చర్ల ఉపేందర్,ఫరీద్, డ్రైవర్లపైనా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్ బాల్ క్రీడాకారునికి సన్మానం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన స్వర్ణ జాతీయస్థాయి హ్యాండ్ బాగ్ క్రీడలకు ఎంపిక కావడంతో బిఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుండి 20 వరకు దాద్రానగర్ హవేలీలో జరిగే జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనేందుకు స్వర్ణ వెళ్లడం అభినందనీయమని ఆయన అన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి. మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అండ్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోచ్ దామర మల్లేశం, మాజీ ఎంపీటీసీ బూరుగు నరసింహులు గౌడ్, మోడల్ స్కూల్ చైర్మన్ పుప్పాల బాలస్వామి, మార్కెటింగ్ డైరెక్టర్ మహేష్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ సంఘం సభ్యులు మహేష్ సాయికుమార్, యుపిఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు గుడిసె అంజయ్య, లద్నూర్ మాజీ ఉపసర్పంచ్ బెడద కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలంటూ నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన



నవతెలంగాణ-మనోహరాబాద్

గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని నిరసన తెలిపిన సంఘటన మనోహరాబాద్ మండల కేంద్రంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో క్షేత్రస్థాయిలో గ్రామీణ అభివృద్ధికి పాటు పడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలన్నారు. పండగ పూట కూడా కార్మికులు వేతనాలు లేక పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. అలాగే వేతనాలు చెల్లించడంతో పాటు జీవో 51ని సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత క్యాటగిరి విధానాన్ని కొనసాగించాలన్న డిమాండ్లతో ఈ నెల 11న ఎమ్మెల్యేల ఇళ్ల ముందు, 21న పంచాయతీ రాజ్ కమీషనర్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాను కార్మికులంతా కలిసి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అంజయ్య, నవనీత, శోభ, బాలమణి తదితరులు ఉన్నారు.

సమరసత సాధించడంలో కళాకారులదే పెద్ద పాత్ర

- సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్
- అందెలో కళాకారులకు సన్మానం



నవతెలంగాణ-మిరు దొడ్డి

మిరుదొడ్డి మండలం అందే గ్రామంలో సుమారు 65 మంది కళాకారులకు సామాజిక సమరసత ఆధ్వర్యంలో సన్మానం చేశారు. రామాయణం, మహాభారతం, భాగవతం వివిధ పౌరాణిక ఇతివృత్తంతో కథలు నాటకాలు భజనలతో సమాజంలో జాగృతి తీసుకువచ్చేందుకు వారు చేసిన కృషి అభినందనీయమని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సన్మాన గ్రహీతలకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ముందుగా తడకపల్లి ఆవాస విద్యార్థులు మరియు స్థానిక హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికురాలు నారాయణమ్మ విచ్చేశారు. హిందూ ధర్మం పట్ల పద్యాలు, కథ గానంతో నారాయణమ్మ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఐక్యత ఉంటేనే ఏదైనా సాధ్యమని కులం ప్రజల మధ్య అడ్డుగోడగా కాకుండా, జీవన విధానంలో సహకారం అందించేలా తోడ్పాటు అందించాలని సూచించారు. సామాజిక సమరసత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల నరేష్ బాబు జిల్లా కార్యదర్శి సంతోష్, సుమన్, పోచయ్య పరశురాములు, సంతోష్, మహేష్ పలువురు పాల్గొన్నారు.

మమ్మల్ని గ్రామానికి రానీయరా సార్..

- కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తుల ఆర్తనాదాలు
- ఐదేండ్ల నుండి ములుగు లోనే జీవనం
- మేమున్నామన్న నాయకులు జాడలేరు
- నవతెలంగాణతో బాధితుల మొర



నవతెలంగాణ - ములుగు

మమ్మల్ని గ్రామానికి రానీయరా సారు ... అంటూ కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. కొండపోచమ్మ సాగర్ జలాశయం నిర్మించే సమయంలో ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క మాట నిలబెట్టుకోలేదని గ్రామస్తులమైన మమ్మల్ని అధికారులు, గ్రామంలో ఉన్న నాయకులు వెలివేశారని నవ తెలంగాణతో మొరపెట్టుకున్నారు. 'గ్రామస్తులమైన మాకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్యాకేజీ ఇస్తామని చెప్పారు. జలాశయం ముంపునకు గురైన సమయంలో ప్రభుత్వం హామీ ఇచ్చి అక్కడి నుండి మమ్మల్ని ములుగులో తాత్కాలిక నివాస గృహాలు ఇచ్చి తరలించారు.. ఎన్ని సార్లు కలెక్టర్ కు, ఆర్డిఓ కు, తాసిల్దార్‌కు, గ్రామ నాయకులకు అర్జీలు పెట్టుకున్న మమ్మల్ని కనికరించలేదు' అని కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా మమ్మల్ని తమ సొంత గ్రామానికి రానీయరా అని దీనంగా అడుగుతున్నారు. తాము చనిపోతే కనీసం శవాన్ని కూడా గ్రామానికి తీసుకెళ్లలేని దుస్థితిలో ఉన్నామన్నారు. ఐదేండ్లు గడుస్తున్నా ఆనాడు హామీ ఇచ్చిన నాయకులు ఏ ఒక్కసారి కూడా చూడడానికి గాని, సమస్యలను పరిస్థితులను తెలుసుకోవడానికి కానీ ఒక్కసారైనా రాలేదని వాపోయారు. ప్యాకేజీ రావాలంటే గ్రామంలో ఉన్న నాయకులకు చుట్టమైన అయి ఉండాలి, లేదా డబ్బులు అయినా ఇవ్వాలి. అలా తమ వద్ద డబ్బులు లేక వారికి దగ్గరి వారం కాదని వెలివేసారంటూ నవతెలంగాణతో గోడు వెల్లపుచ్చుకున్నారు. గ్రామంలో మాకు సొంత ఇల్లు సొంత భూమి ఉండేదన్నారు. ఒకవేళ గ్రామం ముంపునకు గురవకపోయి ఉంటే తాముము ఇప్పుడు మా సొంత గ్రామంలోనే ఉండే వారిమి కదా అని అన్నారు. ఇప్పటికైనా మమ్మల్ని గుర్తించి మాకు ఇళ్ల, ప్యాకేజీ ఇవ్వాలని అధికారులను వేడుకుంటున్నామని తెలిపారు.

మనోహరాబాద్ మండలంలో భారీ చోరి

- తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు చొరబడి 68 తులాల బంగారం అపహరణ
- క్లూస్ టీంతో పోలీసుల పరిశీలన



నవతెలంగాణ-మనోహరాబాద్

తాళం వేసి ఉన్న ఇంట్లోకి దొంగలు చొరబడి 50 తులాల బంగారు బిస్కెట్లు 18 తులాల బంగారు ఆభరణాలు దొగింలించ ఎకుపోయిన సంఘటన మనోహరాబాద్ మండలంలోని లింగారెడ్డిపేట గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన మాదాసు రమేష్ మం డలంలోని కాళ్ళకల్‌లోని ఓ ప్రైవేటు పరిశ్రమలో ఉద్యోగం చేసుకుంటు జీవిస్తున్నాడు. కాగా గత పది రోజుల క్రితం తూప్రాన్ మండలం వెంకటాయిపల్లి గ్రామంలో తన మామా బొబ్బిల్ల సత్తయ్య మృతి చెందగా దశదిన కర్మకై 6వ తేదిన తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడని తెలిపారు. అనంతరం 8వ తేదిన రాత్రి రమేష్ ఇంటికి రాగా ఇంటి తాళం పగులగొట్టబడి ఉంది. దాంతో ఇంట్లోకి వెళ్లి చూడగా మంచం కింద ఉన్న కబ్ బోర్డులో దాచి ఉంచిన ఐదు బంగారు బిస్కెట్లు (యాభై తులాలు), అలాగే అల్మారాలో దాచి ఉంచిన మరో 18 తులాల బంగారు ఆభరణాలు దొంగించడి నట్టు గుర్తించారన్నారు. దాంతో రమేష్ మనోహరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా తూప్రాన్ సీఐ కృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీంతో వివరాలను సేకరించడంతో పాటు విచారణ చేపట్టారు. ఈ మేరకు మనోహరా బాద్ ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

జహీరాబాద్‌లో ... బిగ్ ఫైట్

- బీబీ పాటిల్, సురేష్ షెట్కర్ రడీ
- బీఆర్ఎస్ సైతం బలమైన అభ్యర్థిని దించే యోచన
- షెట్కర్‌కు కలిసిరానున్న అధికార పార్టీ అండ, ఎంపీగా పనిచేసిన అనుభవం
- రెండు సార్లు గెల్చిన ధీమా, కేంద్రం అండతో పాటిల్ దూకుడు
- గులాబీ పార్టీకి బలమైన అభ్యర్థి దొరక వెనకంజ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిగ్ ఫైట్ జరగనుంది. ఉద్దండులైన అభ్యర్థులు పోటీ చేయనుండడంతో పోరు రసవత్తరంగా సాగనుంది. కాంగ్రెస్ మాజీ ఎంపీని అభ్యర్థిగా ప్రకటించగా బీజేపీ సిట్టింగ్ ఎంపీని పోటీకి దించుతోంది. పలుమార్లు గెల్చిన బీఆర్ఎస్ మాత్రం బలమైన అభ్యర్థి వేటలో ఉండి అభ్యర్థిని ప్రకటించడలో వెనకబడింది. మెదక్, నిజామాబాద్ పాత జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై మూడు పార్టీలు గురి పెట్టాయి. గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల్ని ప్రకటిస్తున్నాయి. బీఆర్ఎస్ నుంచి రెండు సార్లు ఎంపీగా గెల్చిన బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో గులాబీ పార్టీకి అభ్యర్థిని వెతుక్కోవాల్సిన అనివార్యత ఏర్పడింది. బీఆర్ఎస్ కూడా బలమైన అభ్యర్థిని ప్రకటించి గెల్చి తీరాలన్న పట్టుదలతో ఉంది. మూడు పార్టీల నుంచి ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాల్లో పట్టున్న అభ్యర్థులే పోటీ చేయనున్నందున జహీరాబాద్ ఎన్నికలు ఖరీదైనవిగా మారనున్నాయి.

సంగారెడ్డి జిల్లాలోని ఆందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గాలతోపాటు ఎల్లారెడ్డి, కామారెడ్డి జక్కల్, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాలతో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం విస్తరించి ఉంది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మూడు పార్టీలకు కూడా ఎమ్మెల్యేలున్నారు. వీరి బలంతో పాటు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా పేరు ప్రఖ్యాతలున్న నాయకులే అభ్యర్థులుగా ఖరారవుతున్నారు. ఇప్పటికే బీజేపీ బీబీ పాటిల్ పేరును, కాంగ్రెస్ సురేష్ షెట్కర్‌ను ఎంపీ అభ్యర్థులుగా ప్రకటించారు. బీఆర్ఎస్ కూడా గెల్వాలనే పట్టుదలతో బలమైన అభ్యర్థిని పోటీ చేయించాలని చూస్తుంది. బీబీ పాటిల్, సురేష్ షెట్కర్ ఇద్దరు కూడా ఒకే సామాజిక వర్గం కావడం, వీళ్లిద్దరూ గతంలో ప్రత్యర్థులుగా తలపడి పోటీ చేయడం గమనార్హం. . దీంతో వీళ్లిద్దర్నీ ఢీ కొని గెలిచే అవకాశాలున్న అభ్యర్థిని ఖరారు చేసేందుకు బీఆర్ఎస్ అధినేత సమాలోచనలు చేస్తున్నట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

తలపడనున్న పాత ప్రత్యర్థులు







జహీరాబాద్ పార్లమెంట్ నియోజకర్గంలో రెండు జాతీయ పార్టీల అభ్యర్థులు మరో సారి తలపడేందుకు సిద్ధమయ్యారు. గతంలోనూ నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడిన నాయకులే అభ్యర్థులుగా ప్రకటించబడ్డారు. బీజేపీ జహీరాబాద్ నుంచి బీబీ పాటిల్ పేరు ప్రకటించింది. బీబీ పాటిల్ రెండు సార్లు ఎంపీగా గెలిచి బీఆర్ఎస్ నుంచి పదేళ్ల పాటు పార్లమెంట్ సభ్యులుగా పనిచేశారు. ఇటీవలే ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. చేరిన మరుసటి రోజున్నే జహీరాబాద్ అభ్యర్థిగా ఖరారయ్యారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కర్‌ను ఖరారు చేసింది. దీంతో ఇద్దరు పాత ప్రత్యర్థులే తిరిగి తలపడాల్సి వస్తుంది. 2009 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెల్చిన సురేష్ షెట్కర్ తిరిగి 2014 ఎన్నికల్లోనూ ఎంపీగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ (గతంలో టీఆర్ఎస్) నుంచి బీబీ పాటిల్ తొలి సారి పార్లమెంట్‌కు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో సురేష్ షెట్కర్‌పై బీబీ పాటిల్ విజయం సాధించారు. తిరిగి 2019 ఎన్నికల్లో బీబీ పాటిల్ అదే పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేయగా కాంగ్రెస్ నుంచి సురేష్ షెట్కర్ కాకుండా మదన్ మోహన్ పోటీ చేశారు. 2024 ఎన్నికల్లో మాత్రం బీబీ పాటిల్ మూడో సారి పోటీ చేస్తుండగా కాంగ్రెస్ నుంచే సురేష్ షెట్కర్ కూడా మూడో సారి ఎంపీగా పోటీ చేస్తున్నారు.

వెతుకులాటతో వెనుకంజ

జహీరాబాద్ నుంచి రెండు సార్లు వరుసగా ఎంపీగా గెల్చిన బీఆర్ఎస్ పార్టీ మూడో సారి మాత్రం అభ్యర్థిని వెతుక్కోవాల్సి వస్తుంది. రెండు సార్లు ఎంపీగా గెల్చిన బీబీ పాటిల్ పార్టీ మారేసరికి బీఆర్ఎస్‌కు అభ్యర్థి లేకుండా పోయారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీల అభ్యర్థులు ఖరారైనప్పటికీ బీఆర్ఎస్ మాత్రం ఇంకా వెతుకులాటలో ఉండి వెనకబడిపోతుంది. ఆ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఇద్దరు ముగ్గురు ఆసక్తి చూపుతున్నప్పటికీ గెలిచే అభ్యర్థిని ఆన్వేషిస్తున్నారు. గాలి అనిల్‌కుమార్, బిక్షపతి, మహారెడ్డి భూపాల్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. వీరితో పాటు ఇంకొందరి పేర్లు కూడా అధిష్టానం పరిశీలిస్తుందని చెబుతున్నారు. నోటిఫికేషన్ జారీ కానున్న నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్‌లు ముందే అభ్యర్థుల్ని ప్రకటించారు. దీంతో ఆ రెండు పార్టీల అభ్యర్థులు పాత కాపులే కావడంతో ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ మాత్రం అభ్యర్థిని ఖరారు చేయలేకపోతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యాక ఆ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న వాళ్ల సంఖ్య లేకుండా పోతుంది. పార్టీ అధినేత కేసీఆర్ బుజ్జగించి ఎంపీ అభ్యర్థులుగా బరిలోకి దించాల్సి వస్తుందని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

ఆర్థిక వనరులు, సామాజిక మద్దతుపై ఆశలు

బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులిద్దరు కూడా ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న వాళ్లు కావడంతో ఈ సారి జహీరాబాద్ ఎన్నిక మరింత ప్రియం కానుంది. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు ప్రభావం పెరగడంతో పార్లమెంట్ ఎన్నికల్లో అంతకు మించి ఖర్చు చేసే అవకాశముంది. వందల కోట్లు ఖర్చు చేయాలని పార్టీ అధినేతలు సూచిస్తున్నారంటే వాస్తవ ఖర్చు ఎంత పెడతారో అర్థం కానిదికాదు. బీజేపీ నుంచి పోటీ చేయనున్న బీబీ పాటిల్ ప్రముఖ వ్యాపార వేత్త కావడమే కాకుండా వేల కోట్ల ఆస్తులున్నాయి. రెండు సార్లు ఎంపీగా పనిచేయడంతో నియోజకవర్గమంతటా సుపరిచితులుగా ఉన్నారు. అనుభవం, ఆస్తులే కాకుండా సామాజికత కూడా ఆయనకు కలిసొస్తుందని ఆ పార్టీ నేతలు బావిస్తున్నారు. మరో పక్క సురేష్ షెట్కర్ సైతం విపరీతంగా డబ్బులు ఖర్చు పెట్టే అవకాశంలేకపోలేదు. ఆయన కూడా సామాజిక వర్గంపైనే ఆశలు పెట్టుకున్నారు. వీరిద్దరు కూడా తమ కులం ఓట్లు అధికంగా ఉన్నందున గెలుపుపై ఆశలుపెట్టుకున్నారు. నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్‌తో పాటు కామారెడ్డి ఇతర మూడు నియోజకవర్గాల్లోనూ లింగాయత్ సామాజిక వర్గం ఓట్లు బలంగా ఉన్నాయి. దీంతో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులిరూ కూడా సామాజిక సమీకరణపై దృష్టి సారిస్తున్నారు.

బివిఆర్ఐటీ కళాశాలలో ముగిసిన ఈ బాజా విద్యుత్ వాహనాల రేసింగ్ పోటీలు

- మొదటి స్థానంలో నిలిచిన డివై పాటిల్ ఇంజనీరింగ్ కళాశాల మహారాష్ట్ర
- రెండో స్థానంలో నిలిచిన పిప్రీ చించ్వాడ్ కళాశాల
- మూడవ స్థానములు నిలిచిన భీమవరం ఉమెన్స్ కళాశాల









నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఈ బాజా సే ఇండియా విద్యుత్ వాహనాల పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీల్లో భాగంగా చివరి రోజు వివిధ రాష్ట్రాల ఇంజనీరింగ్ కళాశాలల నుంచి వచ్చిన జట్లు వారు తయారు చేసిన విద్యుత్ వాహనాల రేసింగ్ పోటీలలో తలపడ్డారు. ముందుగా ఈ రేసింగ్ పోటీలను విష్ణు విద్యా సంస్థల చైర్మన్ విష్ణు రాజు, విష్ణు విద్యా సంస్థల సెక్రెటరీ ఆదిత్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన జట్లు విద్యుత్ వాహనాలతో నాలుగు గంటల పాటు రేసింగ్ పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణు రాజు మాట్లాడుతూ ఐటీ రంగంలో ఉద్యోగాలు తగ్గుతున్నాయన్నారు. ఉద్యోగాలలో కోతలు ప్రారంభించినందున ఇంజనీరింగ్‌లోని ప్రధాన శాఖల్లో మళ్లీ డిమాండ్ పెరిగిందన్నారు. అనేక కాలేజీల్లో కోర్ బ్రాంచ్‌లు ఉపసంహరించుకుంటున్నప్పటికీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీలో మాత్రం మరింత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కాలేజీల్లో చదువుతున్నప్పుడే వాహనాల తయారీదారుల పాత్రను పోషించడం అభినందనీయమన్నారు. ఈ బాజాసే ఇండియా పోటీ వర్తమాన ఇంజనీర్లకు ఆచరణాత్మక జ్ఞానం అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు. శనివారం జరిగిన ఈ బాజా ఇండియా 2024 అనేది దేశవ్యాప్త పోటీ కోసం ఇంజనీరింగ్ విద్యార్థులు అభివృద్ధి చేసిన 47 ఎలక్ట్రిక్ బగ్గిల పోటీ పరీక్ష ఈ బాజా కేటగిరిలో పోటీ జరిగిందన్నారు. ఈ ఈవెంట్ లక్ష్యం ఇంజనీరింగ్ విద్యార్థులకు తరగతి గది వెలుపల నేర్చుకునే అనుభవాన్ని అందిస్తుందన్నారు. తెలంగాణలో తొలిసారిగా ఈ పోటీలు జరిగాయని దక్షిణ భారతదేశంలోని బివిఆర్‌ఐటిలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతి డివై పటేల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మహారాష్ట్ర, ఆకుర్తి , రెండవ బహుమతి పింప్రీ చిచ్వాడు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ రెండో బహుమతి, శ్రీ విష్ణు ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ భీమవరం మూడవ స్థానంలో నిలువగా వీరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపల్ సంజయ్ దుబె, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ రిలేషన్ సతీష్ చంద్ర పరుచూరి, డాక్టర్ డివి రాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మనోనీత్ కుమార్ సింగ్, డిజిఎం కాంతారావు, ఆయా విభాగాల అధిపతులు రాయుడు, మురళీకృష్ణ, మధుబాబు, జగన్, కృష్ణారావు, రాధిక, సుజాత, సంజీవరెడ్డి, మేనేజర్ బాపిరాజు, ఏవొలు అశోక్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో చెరువులు, కుంటలు నింపాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్.



నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్

సిద్దిపేట జిల్లాలోని రిజర్వాయర్ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను నింపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటి సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చుక్క రాములు మాట్లాడుతూ జిల్లాలో పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని,రైతాంగం పెట్టుబడులు పెట్టి దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన ప్రాజెక్టుల నుండి నీరు అందించకపోతే ఆ ప్రాజెక్టుల వల్ల ఏమి లాభమని ప్రశ్నించారు. అనేక సమస్యలతో సతమతమవుతున్న రైతాంగం తీవ్రమైన ఆవేదనలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని చెరువులను కుంటలను వెంటనే నింపి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఉద్యమిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య,శెట్టిపల్లి సత్తిరెడ్డి,గోడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, చోప్పరి రవికుమార్, అమ్ముల బాల నరసయ్య, తిప్పారపు శ్రీనివాస్, బద్దిపడగ కృష్ణారెడ్డి, బండ కింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, జాలిగపు శిరీష, తాడూరి రవీందర్, తాటికొండ రవి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి

- ప్రజల శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రజా పాలన
- మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-కొండపాక: కేంద్రంతోపాటు రాష్ట్రల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన ఉంటేనే అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ ఓ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎంపీపీ అనంతుల పద్మ నరేందర్‌తో పాటు కొండపాక, కుకునూరు పల్లి మండలాలకు చెందిన వివిధ గ్రామాల్లోని బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని మంత్రి కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. మంత్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల అహంకారపూరిత పాలనలో ప్రజలంతా విసిగిపోయి ఆ పాలనకు చరమగీతం పాడారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు,రూ 500 కే గ్యాస్ లాంటి పథకాలను అమలు చేశామన్నారు. మిగతా హామీలన్నింటినీ త్వరలోనే అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంతో సఖ్యతగా ఉంటూ నిధులు రాబట్టడానికి కృషి చేస్తున్నాడన్నారు. నిధులు ఇవ్వని పక్షంలో కేంద్రంపై పోరాటం చేస్తామన్నారు. డిసిసి అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ దశాబ్ద కాలంగా అధికారం లేకున్నా కష్ట కాలంలో పార్టీని అండగా ఉంటూ నమ్ముకున్న కార్యకర్తలకు అన్యాయం చేయమన్నారు. మండలంలోని బందారం, అంకిరెడ్డిపల్లి, దుద్దెడ, కొండపాక, మర్పడగ, వెలికట్ట, లకుడారం, రామచంద్రపురం ముద్దాపూర్ కుకునూరు పల్లి తదితర గ్రామాలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొండపాక కుకునూరుపల్లి మండలాల అధ్యక్షులు వాసవి లింగారావు విరుపాక శ్రీనివాస్ రెడ్డి రెడ్డమైన రవీందర్, ఐలం యాదవ్, అనంతుల శ్రీస్మిత, తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా నెంబర్ లేని టాక్టర్లలో ఇసుకను రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. ఈ దాడిలో రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసినా పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా, కలిగి ఉన్నా, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు, గ్రామాలలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు తరలిన క్రీడాకారులు



నవతెలంగాణ-సిద్దిపేట

మెదక్ జిల్లా రామాయంపేటలో జరుగు మౌంటెన్ సైక్లింగ్ రేస్ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఖేలో ఇండియా కోచ్ సంజీవ్ మాట్లాడుతూ రామాయంపేటలో రాష్ట్రస్థాయి మౌంటెన్ సైక్లింగ్ రేస్ పోటీలు ఆదివారం జరగనున్నాయని తెలిపారు. మాస్ స్టాట్, టైం ట్రావెల్ లో పోటీలు జరుగుతాయని తెలిపారు. క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నంగునూరు: గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు, జిల్లా నాయకులు దేవులపల్లి రాజమౌళి డిమాండ్ చేశారు.శనివారం నంగునూరులో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి నాలుగు నెలల నుండి వేతనాలు చెల్లించకపోతే ఏవిధంగా కుటుంబ పోషణ జరుగుతుందన్నారు. పారిశుధ్య పనులు నిర్వహించడం, వీధి లైట్లు వేయడం, మంచినీటిని ప్రజలకు అందించడం వంటి మల్టీపర్పస్ పనులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామన్నారు. రోజుకు 12 గంటలు గ్రామాలలో విధులు నిర్వహిస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉండి తమ సేవలను అందిస్తున్నామన్నారు. నెలల తరబడి వేతనాలు చెల్లించకపోతే మేము ఏమీ తిని పనులు నిర్వహించాలని ప్రశ్నించారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
ఆదివారం | 10 మార్చి 2024 | www.navatelangana.com

దుర్గమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-కల్హేర్



కల్హేర్ మండలంలోని ఇందిరా నగర్ గ్రామంలో దుర్గ భవాని అమ్మవారు జాతర శనివారం ఘనంగా జరిగింది. జాతర కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గ్రామస్తులు, పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు హాజరై గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిర నగర్ గ్రామస్తులు, మండల పార్టీ అధ్యక్షుడు రాంసింగ్, జెడ్పిటిసి నర్సింహ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ అలి, బిబి పెట్ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, కిషన్ రెడ్డి, కిరణ్ రెడ్డి, ఇందిరా నగర్ మాజీ సర్పంచ్ రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

భేల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- కమ్యూనిటీ సెంటర్లో మొక్కలు నాటిన మహిళలు

నవతెలంగాణ - రామచంద్రాపురం



రామచంద్రాపురం లోని భేల్ పరిశ్రమలో శుక్రవారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. టౌన్ షిప్ లోని కమ్యూనిటీ సెంటర్ ప్రాంగణంలో మహిళా దినోత్సవం సందర్భంగా భేల్ పరిశ్రమలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల చేత కేక్ కటింగ్ మరియు మొక్కను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భరణిధర్ రాజు పాల్గొని మహిళా దినోత్సవ వేడుకల్లో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ భేల్ పరిశ్రమ అభివృద్ధిలో మహిళా ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సెంటర్ అధ్యక్షులు జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, ఏజీఎం సజన, హాస్పిటల్ సీఎంఒ భీతిక నోహా, కమ్యూనిటీ సెంటర్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

ఊట్లలో మల్లన్న జాతర



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల ప్రజలు ఊట్ల గ్రామంలో మల్లన్న జాతరకు ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. బోనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా చేపట్టారు. ఊ ట్ల గ్రామపంచాయతీ పరిధిలోని దాది గూడెం, రామ్ నగర్ కాలనీల నుంచి జనం పెద్ద ఎత్తున పాల్గొని మల్లన్న స్వామి దర్శనం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులునాయకులు ,యువకులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు

జీతాలపై వ్యాఖ్యలు సరికావు

- ఖండించిన టి పి టి ఎఫ్ జిల్లా కమిటీ

నవతెలంగాణ-సంగారెడ్డి

ఉద్యోగ, ఉపాధ్యాయులకు మొదటి తేదిన వేతనాలు చెల్లించడంపై హరీష్ రావు వ్యాఖ్యలు సరికావని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంలో భాగస్వామ్యులైన ఉద్యోగులకు వేతనాలు చెల్లించడం ప్రభుత్వ బాధ్యత, అంతే కాని రైతు బంధు ఆపి జీతాలు చెల్లించారనడం హాస్యాస్పదం గా ఉన్నదని అన్నారు. గత ప్రభుత్వం 3 కరువు భత్యాలను పెండింగులో పెట్టింది అని గుర్తు చేశారు. ఇలా రకారకాల బిల్లులన్ని పెండింగ్, నెల నెలా వేతనం ఎప్పుడు వస్తదో తెలియని అయోమయం, గత ప్రభుత్వంలో ఉండేదని అన్నారు. నాలుగేండ్లలో మొదటి సారి ఒకటో తేదీన వేతనం అందిస్తే, రైతులకు ముడిపెట్టి ఏసీ రూములల్లో కూర్చున్న వారికి వేతనాలు ఇవ్వడంపై అక్కసుగక్కడం భావ్యం కాదు అని అన్నారు. వేతనాలపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

నాసిరకం మందులను విక్రయిస్తున్న మెడికల్ షాపులు, క్లినిక్ లపై చర్యలు ఏవి?

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నాసిరకం మందులను విక్రయిస్తున్న మెడికల్ షాపులు, క్లినిక్ లపై చర్యలు కరువైనాయి. అనధికారికంగా నిర్వహిస్తున్న మెడికల్, క్లినిక్ లపై డ్రగ్ కంట్రోల్ అడ్మిన్స్ట్రేషన్ అధికారులు తనిఖీలు నిర్వహించడం కరువైంది. మెడికల్ షాపుల్లో యాంటీ బయోటిక్స్ ఇంజక్షన్ లను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని, రాష్ట్రంలో అనేక క్లినిక్ లు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్రకటనలు ఇవ్వడంతోపాటు, డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్ ట్రీట్మెంట్ టెస్టులు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. వాస్తవానికి మెడికల్ షాపులకు సరఫరా అయ్యే మందులలో కొన్ని ముఖ్యమైన మందులు "షెడ్యూల్ హెచ్" హెచ్చరికలతో సరఫరా అవుతాయని, అలాంటి మందులను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే విక్రయించాలి. ఈ మేరకు రిజిస్టర్ మెయింటెన్ చేస్తే కొనుగోలు చేసిన మందులు ప్రతిరోజూ రిజిస్టర్లో నమోదు చేయాల్సి ఉండాలి కానీ ఎలాంటి ప్రత్యేక నమోదు రిజిస్టర్లు మెయింటెన్ చేయడం లేదు. ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతోన్న మెడికల్ మాఫియాపై డ్రగ్ కంట్రోల్ అడ్మిన్స్ట్రేషన్ అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలిన పలువురు ఆరోగ్యవేత్తలు కోరుతున్నారు. నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్న అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

'అందోలు'లో వెయ్యేళ్ల నాటి శిల్పాలకు ఆదరణ కరువు

- పెద్ద చెరువు వద్ద ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలి
- పురావస్తు పరిశోధకుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి



నవతెలంగాణ-జోగిపేట

అందోలు- జోగిపేట నాందేడ్ అకోలా జాతీయ రహదారి ప్రక్కన ఆందోలు పెద్ద చెరువు ఒడ్డున గల నాగులకట్ట వద్ద ఉన్న శిల్పాలు వెయ్యేళ్లనాటివని, పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా, సీఈవో, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. విగ్రహాల విషయమై తాను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకుపోగా, ఆయన ఆదేశాల మేరకే తాను శనివారం శిల్పాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రంగనాథ స్వామి గోపురం ముందు రాష్ట్రకూటుల, కళ్యాణి చాళుక్యుల కాలం (క్రీ.శ. 9-10 శతాబ్దాలు), నాటి మహిషాసురమర్దిని శిల్పాలు, నాగులకట్ట పైనున్న కళ్యాణి చాళుక్య, కాకతీయుల కాలంనాటి (క్రీ.శ. 11-13 శతాబ్దాల నాటి) చెన్నకేశవ, జనార్ధన, నాగదేవతల శిల్పాలు, అలనాటి అద్భుత శిల్పకళా కౌశలానికి అద్దం పడుతున్నాయన్నారు. చెన్నకేశవ విగ్రహం చుట్టూ గల మకరతోరణం, శ్రీదేవి, భూదేవి, దశావతార శిల్పాలు చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకొన్నాయన్నారు. ఈ చారిత్రాత్మిక శిల్పాలతో ప్రదర్శనశాల ఏర్పాటు చేసి ప్రదర్శిస్తే బాగుంటుందని, ఈ ప్రదర్శన శాల వల్ల ఆందోలు పర్యాటక కేంద్రం అవుతుందని శివనాగిరెడ్డి అభిప్రాయపడ్డారు. సింగూరు ప్రాజెక్టు త్రవ్వకాల సమయంలో కూడా చుట్టూ ఉన్న గ్రామాల వద్ద ఎన్నో విగ్రహాలు బయటపడ్డాయని, అప్పట్లో తాను ఆ విగ్రహాలన్నింటిని ప్రాజెక్టు వద్దకు చేర్చగలిగినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ చొరవ తీసుకొని శిల్పాలన్నింటిని ఒకే దగ్గరకు తీసుకువచ్చి ప్రదర్శన శాల ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

శివపార్వతుల కళ్యాణంలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు



నవతెలంగాణ-అమీన్ పూర్

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. దీనికి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. వేలాదిమంది భక్తుల సమక్షంలో వీరశైవ ఆగమ పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ్ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు కృష్ణ, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, నవనీత జగదీష్, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, దాస్ యాదవ్, కాలప్ప, శేఖర్, చౌటకూరి మహిపాల్ రెడ్డి, కొల్లూరు యాదగిరి, మకాం మల్లేష్ , భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ మాజీ చైర్మన్ తులసి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఈ ఓ శశిధర్, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

అభివృద్ధి పనులను చేపట్టడమే మా ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి దామోదర రాజనర్సింహ
- వట్పల్లి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-వట్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి పనులను చేపట్టడమే లక్ష్యమని కాలయాపన కోసము ప్రభుత్వము పనిచేయడం లేదని ఒక లక్ష్యముతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని గౌతాపూర్ నుండి గొర్రెకల్ వరకు కోటి 30 లక్షలతో మెటల్ రోడ్డుకు, పల్వట్ల గ్రామంలో రెండు కోట్ల 60 లక్షలతో, వట్పల్లిలో 11 కోట్ల 20 లక్షలతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేసి అభివద్ధి పనులకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి సురేష్ శెట్కార్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం వెంకటకాజ దర్గా 39 ఉర్స్ ఉత్సవాల సందర్భంగా గంధం నెత్తుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. జడ్పిటిసి పత్రి అపర్ణ శ్రీకాంత్. ఎంపీపీ పత్రి కృష్ణవేణి నరసింహులు..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి. మాజీ జెడ్పిటిసిలు రామ్ రెడ్డి, పత్రి విట్టల్.వట్పల్లి మాజీ సర్పంచ్ సంగారెడ్డి.రేగోడు మాజీ జెడ్పిటిసి రాజేంద్ర రావు.మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, గొర్రెకల్ పోలీస్ చంద్రశేఖర్, తిరుపతి శ్రీనివాసరెడ్డి, గోపాల్ రెడ్డి, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ వైపే అధిష్టానం

- డైలామాలో ఉజ్వల్ రెడ్డి అనుచరులు
- జహీరాబాద్ కాంగ్రెస్లో విభిన్న పరిస్థితి





నవతెలంగాణ -జహీరాబాద్

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ వైపే మొగ్గు చూపడంతో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీలో విభిన్న పరిస్థితి నెలకొంది. టికెట్ తనకే వస్తుందని ఎన్నారై డాక్టర్ ఉజ్వల్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో గత సంవత్సరం నుండి వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జహీరాబాద్ ఎంపీ టికెట్ ను ఆశించిన ఉజ్వల రెడ్డి అధిష్టానం నుండి క్లియరెన్స్ తీసుకున్న అనంతరమే అమెరికాలో ఉన్నటువంటి తన కుటుంబాన్ని , ఉద్యోగాన్ని సైతం వదిలి పూర్తిస్థాయిలో రాజకీయాలకు అంకితమై వివిధ రకాలుగా సేవలు అందిస్తూ వచ్చారు. ఊహించిన విధంగానే అధిష్టానం శాసనసభ ఎన్నికల్లో నారాయణఖేడ్ శాసనసభ టికెట్ సురేష్ శెట్కార్‌కు కేటాయించారు. దీంతో ఉజ్వల్‌రెడ్డి కి అధిష్టానం ఇచ్చినటువంటి హామీ పూర్తిస్థాయిలో అమలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి ఒక గ్రూపునకు చెందిన నాయకులు కార్యకర్తలు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో కార్యక్రమాలు చేపట్టారు. కానీ సురేష్ శెట్కార్ కు కేటాయించిన బీఫాంలో మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు కిష్టారెడ్డి కుమారుడికి సంజీవరెడ్డికి ఇచ్చి తాను సంజీవరెడ్డిని గెలిపించుకొని శాసనసభకు తీసుకొని వస్తానని అధిష్టానం ముందు శెట్కార్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. సురేష్ శెట్కార్ నిర్ణయం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం ఆయన తీసుకున్న నిర్ణయానికి హర్షించి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంటు టికెట్ ను సురేష్ శెట్కార్‌కు కేటాయిస్తామని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ప్రకటించారు. పలు సభల్లో సైతం ప్రకటించడంతో సురేష్ శెట్కార్‌కు టికెట్ పై మరింత ఆశాభావాన్ని పెంచుకున్నారు. ఉజ్వల రెడ్డి అనుచరులు ఎలాగైనా తమ నాయకు డికే టికెట్ వస్తుందని భావించి ప్రచారాన్ని నిర్వహించి అధిష్టానం మెప్పు పొందేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేశారు. కానీ చివరికి అధిష్టానం సురేష్ శెట్కార్ వైపే మొగ్గు చూపడంతోఉజ్వల్ రెడ్డి అనుచరులు తీవ్ర నిరసనకు గురయ్యారు. అధిష్టానం హామీ మేరకే తాను అమెరికాలోని తన ఉద్యోగాన్ని వదులుకొని జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో అధికార బీఆర్ఎస్ కు దీటుగా కార్యక్రమాలు నిర్వహించి తనకంటూ ఒక ముద్ర వేసుకున్నానని ఉజ్వల్ రెడ్డి అంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ఉజ్వల్‌రెడ్డి అనుచరులను సమన్వయపరిచి ఏదో ఒక రకంగా బుజ్జగిస్తారని శంకర్ వర్గానికి చెందిన నాయకులు చెబుతున్నారు. అధిష్టానం ఇరుగ్రూపులను సమన్వయపరిచేందుకు ఏ స్థాయి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి మరి.

నల్లవాగు ప్రాజెక్ట్ నీళ్లు అందక ఎండుతున్న పంటలు

- తక్షణమే నీటిని విడుదల చేయాలి : మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి,
- ఎండిన పంటల పరిశీలన



నవతెలంగాణ-కల్హేర్

నల్ల వాగు ప్రాజెక్టు నుండి నీళ్లు అందక ఎండుతున్న పంటలను నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి పరిశీలించారు. ఆయన శనివారం నాడు కల్హేర్ మండలంలోని ఇంద్రనగర్, కృష్ణాపూర్, మార్డి ,ఫతేపూర్, బీబీ పేట గ్రామాలలో రైతులు రబీలో సాగు చేస్తున్నటువంటి మొక్కజొన్న తదితర పంటలను పరిశీలించారు. అనంతరం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నల్లవాగు ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయాలని గత రెండు రోజుల క్రితం జిల్లా అధికారులకు రైతుల పక్షాన వినతి పత్రాన్ని అందించానన్నారు. రైతులు సాగు చేసిన చేతికి వచ్చిన పంటలు ఎండుతున్నందున ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయాలని కలెక్టర్‌కు అధికారులకు వినతి పత్రం ఇస్తే... మాజీ ఎమ్మెల్యేకు కేవలం ఖానాపూర్, కృష్ణాపూర్, బీబీపేట గ్రామాలకే నీళ్లు అవసరమని, మిగతా ప్రాంత రైతులకు నీటిని విడుదల చేయాలని ఎందుకు కోరడం లేదని కాంగ్రెస్ నాయకులు వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. రైతుల కోసం నీళ్లు విడుదల చేసి ఎండుతున్న పంటలను నల్లవాగు ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి కాపాడవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానిదేనన్నారు. ప్రాజెక్టులో సాగునీరు ఉన్నందున ఆయకట్టు కింది రైతులు పంటలను సాగు చేస్తున్నారని తెలిపారు.గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తప్పకుండా ప్రాజెక్ట్ అధికారులతో (ఐడిబి) సమావేశమై రైతులకు ముందస్తుగా సమాచారం అందించి మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఎలాంటి సమాచారం అందించకుండా కనీసం ఐడిబి సమావేశం ఏర్పాటు చేయకుండా క్రాప్ హాలిడే ప్రకటించి మరమ్మతు పనులు చేపడుతున్నారన్నారు. నిబంధనల ప్రకారం ఇరిగేషన్ డెవలప్మెంట్ బోర్డ్ (ఐడీబీ)సమావేశం గాని ముందుగా రైతులతో సమావేశం గాని నిర్వహించకుండా రైతులకు ఎలాంటి సమాచారం లేకుండానే పనులు చేపడుతున్నారన్నారు. ప్రాజెక్టులో నీటి నిలువ ఆధారాన్ని బట్టి రైతులు జొన్న పంటలను సాగు చేస్తున్నారన్నారు. ఈ సంవత్సరం వర్షాలు తొందరగా పోవడంతో భూగర్భ జలాలు తగ్గిపోయి బోరు బావులు ఎండిపోయాయని తెలిపారు. దీంతో ఆయకట్టు కింద సాగు చేసిన చేతికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని ప్రాజెక్టులో సాగునీరు ఉన్నందున తక్షణమే నీటిని విడుదల చేసి రైతులు సాగు చేస్తున్న పంటలను కాపాడాలని లేని పక్షంలో పెట్టుబడి పెట్టిన రైతులు దిక్కు దోచని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రాజెక్టు అధికారులు జిల్లా అధికారులు ప్రభుత్వం స్పందించి కనీసం ఒక్క తడి కోసం నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. లేదంటే రైతుల సాగుచేసి ఎండిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాంసింగ్, జెడ్పిటిసి నర్సింహ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ అలి, బిబి పెట్ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, కిషన్ రెడ్డి, కిరణ్ రెడ్డి, ఇందిరా నగర్ మాజీ సర్పంచ్ రాములు నాయక్, కృష్ణపూర్ మాజీ సర్పంచ్ పండరి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, మార్డి జనార్ధన్ రెడ్డి, నాగిరెడ్డి, ఇందిరా నగర్ తుకారాం, సురేందర్, కృష్ణపూర్ మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి, ఎంపీటీసీ అంజయ్య, హన్మండ్లు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ఎస్వి కే ట్రస్ట్ డాక్టర్ విజయలక్ష్మి





నవతెలంగాణ-జహీరాబాద్

మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని శ్రామిక విజ్ఞాన కేంద్రం ట్రస్టీ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జహీరాబాద్ పట్టణం లోని ఎస్బీవోస్ కాలనీలోని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించడం జరిగింది. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రామిక విజ్ఞాన కేంద్రం ట్రస్టీ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తూ తమ కాళ్లపై తాము నిలబడాలని అన్నారు. అనేకమంది మహిళలు ఎన్నో విజయాలు సాధించినవి మన ముందు ఉన్నాయని అన్నారు. మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీయడానికే ముగ్గులు, పట్టలు, కబడ్డీ, స్కిపింగ్,మోనోయాక్షన్ ,ముచ్చటగా ముడునిమిషాలు, గ్రూప్ చర్చల లాంటి పోటీలను నిర్వహించడం జరిగిందని అన్నారు. శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మహిళల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా సమాజంలో జరిగే చెడుపై తమ గళాన్ని విప్పాలని అన్యాయం ఎదిరించాలని అన్నారు. శ్రామిక విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణతో పాటు శిక్షణ పూర్తి చేసుకున్నటువంటి వారికి ధ్రువీకరణ పత్రాలు చేత అందించడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి అవకాశాలను మహిళలు యువతులు చిన్నారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది విద్యార్థినీలకు ఉచితంగా వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడంతో వారు వివిధ రంగాల్లో నేడు రాణించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి సభలో గెలుపొందిన వారికి , సర్టిఫికెట్లు ఇవ్వడం,బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రామిక విజ్ఞాన కేంద్రం సభ్యులు శ్వేత, లాలిత, మీనా, లక్ష్మి రిటైర్డ్ టీచర్,పూలమ్మ నర్సమ్మ సుమలత టీచర్,శ్రీనివాస్, పాల్గొనడం జరిగింది. విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతులపై వివక్ష తగదు :జడ్పిటిసి నరసింహారెడ్డి



నవతెలంగాణ-కల్హేర్

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డికి కల్హేర్ సిర్గాపూర్ మండల రైతులపై వివక్ష తగదని కల్హేర్ జెడ్పిటిసి నరసింహారెడ్డి, నియోజకవర్గం చైర్మన్ రామ్ సింగ్ అన్నారు. వారు శనివారంకల్హేర్ మండలంలోని మాజీ ఎమ్మెల్యే స్వగ్రామమైన ఖానాపూర్ కె లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నల్ల వాగు ప్రాజెక్టు నిండా సరిపడ సాగునీరు ఉన్నప్పటికీ నారాయణఖేడ్ ఎమ్మెల్యే ప్రాజెక్టు నుండి సాగునీరు విడుదల చేయకుండా వివక్ష చూపుతున్నారని వారు ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ప్రతి సంవత్సరం 6200 ఎకరాలకు గాను రైతులకు రెండు పంటలకు గాను సాగునీరు అందించారన్నారు. కానీ ప్రస్తుత ఎమ్మెల్యే స్థానిక నియోజకవర్గ పరిధిలోని కల్హేర్ మండల రైతులకు నీరు వదలకుండా కామారెడ్డి జిల్లా రైతులకు తిమ్మానగర్ సైడ్ వేల ఎకరాలకు నీళ్లను అక్కడి ఎమ్మెల్యే తీసుకెళ్తున్నారన్నారు. ప్రస్తుత ప్రాజెక్టు అధికారులు ఎమ్మెల్యే రైతులకు ఎలాంటి సమాచారం అందించకుండా క్రాప్ హాలిడే ప్రకటించి మరమ్మతు పనులు చేపడుతున్నారన్నారు. ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న పంటలు ఎండుతున్నాయని, మండల కాంగ్రెస్ నాయకులు గానీ అధికారులు గానీ ఎమ్మెల్యే ఎండుతున్న పంటలను పరిశీలించి రైతులపై వివక్ష వీడి తక్షణమే నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ అలి, బిబి పెట్ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, కిషన్ రెడ్డి, కిరణ్ రెడ్డి, ఇందిరా నగర్ మాజీ సర్పంచ్ రాములు నాయక్, కృష్ణపూర్ మాజీ సర్పంచ్ పండరి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, మార్డి జనార్ధన్ రెడ్డి, నాగిరెడ్డి, ఇందిరా నగర్ తుకారాం, సురేందర్, కృష్ణపూర్ మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి, ఎంపీటీసీ అంజయ్య, హన్మండ్లు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు



నవతెలంగా-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని స్థానిక శాంతి నగర్ లో గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులచేత ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.సరస్వతీ మాత చిత్ర పటం ముందు జ్యోతి ప్రజ్వలన గావించి పటాన్ని పూలమాలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత ఈ సలోమోన్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ లేని జీవితం వాసులనేని పువ్వు లాంటిదని అన్నారు. ఇంతింతై వటుడింతై అన్నట్లు" బాల్యదశ నుండి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులకోసం బయటప్రపంచంలోకి అడుగు పెడుతున్న ఈ శుభతరుణంలో వీడ్కోలు వేడుకలు మధుర జ్ఞాపకాలుగా జీవితంలో నిలుస్తాయని అన్నారు. ఇష్టంతో చదివి పదో తరగతి పరీక్షలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు కోరారు. ముఖ్య అతిథులుగా హాజరైన మోటివేటర్స్ కృష్ణ చైతన్య రెడ్డి , వంశీకృష్ణా రెడ్డి, డాక్టర్ ఈ.ఇన్నారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యం కలిగిననాడే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. జీవితమనేది మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ఉన్నత స్థాయిలో విద్యార్థులు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణారెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయబాలరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డి, సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ.జ్యోతి రెడ్డి, ఉపాధ్యాయులు ,9 , 10 వ తరగతి విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవాస్తవకు 15వ గిన్నిస్ ప్రపంచ రికార్డు

- గీతం పూర్వవిద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ



జనవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ బీటెక్ పూర్వ విద్యార్థిని (2016-20) శివాలి జోహ్రి శ్రీవాస్తవ 15వ గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించి చరిత్ర సృష్టించారు. 3,200 ఒరిగామి పంది బొమ్మలను ఒకేచోట ఉంచిన ఈ కుటుంబం అతి పెద్ద ప్రదర్శనగా రికార్డు నెలకొల్పినట్టు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.ఇంతకు మునుపు, శివాలి కుటుంబం చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పువ్వులు, ఒరిగామి వేల్స్, పెంగ్విన్లు, సిట్రస్ పండ్లు, మాపుల్ ఆకులు, మరికొన్నింటితో సహా వివిధ ప్రదర్శనలతో 14 గిన్నిస్ ప్రపంచ రికార్డులను పొందింది. ఇవే కాక, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డ్స్, 10 యూనిక్ వరల్డ్ రికార్డులను శివాలి కుటుంబం కలిగి ఉందని వివరించారు. మొత్తం 15 గిన్నిస్ రికార్డులను సాధించిన శివాలి, ఆమె తల్లిదండ్రులను గీతం హై దరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, గణిత విభాగం అధ్యాపకుడు డాక్టర్ మల్లికార్జున్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఈ సందర్భంగా వారిని అభినందించారు.

ఘనంగా ప్రారంభమైన దుర్గమ్మ జాతర ఉత్సవాలు

జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో దుర్గామాత జాతర ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బండ్ల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. జాతర ఉత్సవాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీత రెడ్డిని గ్రామ మాజీ సర్పంచ్ శివకుమార్ శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచ్ కదారి నాగరాజు, వార్డు మెంబర్లు మల్లేశం, ప్రసాద్ గ్రామస్తులు బిక్షపతి గౌడ్, దుర్గేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

సంఘం అధ్యక్షులు కృష్ణ యాదవ్

నవతెలంగాణ-నిజాంపేట



శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి మేడలమ్మలో కళ్యాణ మహోత్సవం ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేది వరకు వరకు కొనసాగుతుందని యాదవ సంఘం అధ్యక్షుడు కృష్ణ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల కులదైవం మల్లికార్జునడన్నారు. జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు స్వామివారి మైలలు తీయడం, రెండవ రోజు సాయంత్రం లందకు పోవడం, మూడవరోజు సాయంత్రం నాలుగు గంటలకు గంపల ఊరేగింపు, నాలుగవ రోజు శ్రీ మల్లికార్జున స్వామి మేడలమ్మ కేతమ్మాల కళ్యాణం అనంతరం అగ్ని గుండాలు ఐదవ రోజు శ్రీ రేణుకా మాత జమదగ్ని మునిరాజుల కళ్యాణం మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దీవెనలు పొందాలన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.




నవతెలంగాణ-పెద్దశంకరంపేట

ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం పెద్ద శంకరంపేటలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో శనిగలు, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర కల్పించడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎక్కడైనా అన్యాయం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో శనిగలు మద్దతు ధర క్వింటాలుకు రూ.5440లు, ప్రొద్దుతిరుగుడు మద్దతు ధర రూ.6780లు చెల్లించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వరి పంటలో రైతుల వద్ద నుంచి తరుగు ఎక్కువగా తీసుకున్నారని. ప్రస్తుతం అలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, మార్క్ ఫెడ్ డి ఎం క్రాంతి, ఏడిఏ రాంప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ సంజీవరెడ్డి, పిఎసిఎస్ సీఈవో రవీందర్, ఆయా గ్రామాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బెనిఫిట్స్ ఇచ్చేందుకు అంగీకరించడం హర్షణీయం

టీఎంయూ మెదక్ రిజియన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



టిఎస్ ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని, ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని తెలంగాణ మజ్దూర్ యూనియన్(టిఎంయూ) ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఇవ్వాల్సిన 2017 పే స్కెల్‌తో పాటు బాండ్స్ డబ్బులు ఇచ్చేందుకు రాష్ట ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ నెల 12న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా కార్మికులకు బాండ్స్ డబ్బులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటే ప్రభుత్వానికి మరింత మంచి పేరు వచ్చేదని అభిప్రాయపడ్డారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిస్తే ఆర్టీసీ కార్మికుల పక్షాన ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. పే స్కేలు బాండ్స్ డబ్బులు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీఎస్ఆర్టీసీ ఎండి సజ్జనార్‌లకు తెలంగాణ మజ్దూర్ యూనియన్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలి



మున్సిపల్ చైర్మన్‌కు ఎన్జీవై కాలనీవాసుల వినతి

నవతెలంగాణ-మెదక్

వేసవి నేపథ్యంలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలుగా మిషన్ భగీరథ పైప్ లైన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం మెదక్ మున్సిపల్ చైర్మన్‌కు ఎన్జీవై కాలనీ వాసులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్జీవై కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు జి .వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. పట్టణంలోని జంబికుంట పరిధిలోని ఎన్జీవై కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు చేసి వేసవి తాగునీటి ఇబ్బంది నుంచి విముక్తి కల్పించాలన్నారు. స్పందించిన చైర్మన్ చంద్రపాల్ ఏఈ సాయి గౌడ్‌కు పైప్‌లైన్‌కు కావలసిన ఎస్టిమేషన్ త్వరగా పూర్తిచేసి పనులు చేపట్టాలని ఆదేశించారు. చైర్మెన్ సానుకూలంగా స్పందించడం పట్ల కాలనీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు రాజయ్య, నవీన్ గౌడ్, గోపాల్, కోశాధికారి భూపతి గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లేష్ యాదవ్, కమిటీ సభ్యులు సంతోష్, మురళి, శ్రీనివాస్, వినయ్, బెతయ్య, రమేష్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న గుట్టలో ఘనంగా మల్లన్న కల్యాణ మహోత్సవం


నవతెలంగాన-నార్సింగి



శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమం మండల పరిధిలోని మల్లన్న గుట్టలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల శివారులో మల్లన్న గుట్టలో వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాలు ప్రతి ఏటా మహాశివరాత్రి మరుసటి రోజు ఘనంగా నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ. ఈ సంవత్సరం కూడా కళ్యాణోత్సవాలు యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తుల సందడి నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ మేడాలమ్మలతో కళ్యాణ మహోత్సవం ఒగ్గు కళాకారుల చేత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ తమ కుల దైవమైన మల్లన్న స్వామి గొల్ల కేతమ్మ మేడాలమ్మ కళ్యాణోత్సవం జరపడం తమకు సంతోషదాయకమన్నారు. కళ్యాణ మహోత్సవంలో జరిపే కార్యక్రమాల వివరాలను తెలుపుతూ మహాశివరాత్రి రోజు రాత్రి గంపలు తీయడం, మరుసటి రోజు కళ్యాణ మహోత్సవం నిర్వహించడం, పటాలు తొక్కడం బండ్లు తిప్పడం లాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం జరుగుతాయన్నారు. ఈ సంవత్సరం కూడ మల్లన్న జాతర ఘనంగా నిర్వహించామని యాదవ సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం చెరుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్థిల్లాలని కోరుకున్నానని అన్నారు.

14న మందకృష్ణ మాదిగ రాక

నవతెలంగాణ-మెదక్



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈ నెల మెదక్ పట్టణానికి వస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ ఇన్చార్జి లింగపల్లి శ్రీనివాస్ జిల్లా నాయకుడు బాలరాజ్ మాదిగ పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మెదక్ పార్లమెంటరీ స్థాయి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశాన్ని మెదక్ పట్టణంలోని ద్వారక ఫంక్షన్ హాల్లో ఈ నెల 14న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మందకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం అయ్యేలా భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రణాళికలు తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు చెట్లపల్లి యాదగిరి, మురళి, రవి, సంజీవులు, కిరణ్, ప్రవీణ్, శేఖర్, సతీష్, ప్రభాకర్ తెలిపారు.

ఏడుపాయల్లో వైభవంగా శకట భ్రమణోత్సవం



నవతెలంగాణ-పాపన్నపేట

శ్రీ ఏడుపాయల వన దుర్గాదేవి జాతర ఉత్సవాలు రెండవ రోజైన శనివారం శకట భ్రమణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శకట భ్రమణోత్సవం. ఎడ్ల బండ్ల ఊరేగింపు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. లక్షలాది భక్తులు తిలకించడంతో ఏడుపాయల ప్రాంగణమంతా భక్తజనం పోటెత్తారు. ఎడ్ల బండ్ల ఊరేగింపు, శివసత్తులశిగాలు, పోతరాజుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఏడుపాయలకు భారీగా తరలివచ్చిన భక్త జనం మంజీరలోని చెక్ డ్యామ్, స్నానఘట్టాల వద్ద జల్లులు పుణ్య స్నానాలను భక్తులు ఆచరించి భక్తిశ్రద్ధలతో వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. జాతరలో అతి ప్రధానమైన బండ్ల ఊరేగింపు రంగురంగుల చీరలు, వేప కొమ్మలతో అలంకరించిన ఎడ్ల బండ్లు, రంగురంగుల మెరుపు కాగితాలు, దేవతామూర్తుల పటాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన గుమ్మటాల బండ్ల ఊరేగింపులో లక్షలాది మంది భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దుర్గాదేవి అమ్మవారికి జైజై అంటూ భక్తులు కొండలు దద్దరిల్లేలా నినదించారు. జాతర రెండవ రోజు ఇక్కడ బండ్లు తిరిగే కార్యక్రమం ప్రధాన ఆకర్షణ. బండ్ల ఊరేగింపు ముందు శివసత్తుల పూనకంతో శిగాలుగుతుండగా శకట భ్రమణోత్సవం ప్రారంభమైంది. ఆనవాయితీ ప్రకారం మొట్టమొదటిగా పాపన్నపేట సంస్థానాధీశుల తరపున పాపన్నపేట దున్న వారి బండి తిరుగుతుంది.



వెనుక వందలాది ఎడ్ల బండ్లు వాటిని అనుసరించాయి. మొదట తిరిగే పాపన్నపేట సంస్థానాధీశుల బండికి దేవాదాయశాఖ, ఈఓ మోహన్ రెడ్డి, చైర్మన్ బాలగౌడ్, డిఎస్పి రాజేష్ తదితర అధికారులు ఘన స్వాగతం పలికి కొబ్బరికాయలు కొట్టి ఏడుపాయల్లో బండ్లు తిప్పే కార్యక్రమాన్ని ప్రారంభించారు. బండ్ల ముందు బైండ్ల వారి డప్పు మోతలకు అనుగుణంగా యువకులు, జోగిని భక్తులు నాట్యంచేస్తూ సర్వం మరచిన యువత దుర్గా దేవిని స్తుతిస్తూ, చిందులేస్తూ, నాట్యం, డ్యాన్స్ చేస్తున్న దృశ్యాలను లక్షలాది మంది భక్తులు చెట్లు, కొండలు, కోనలు, భవనాలు, వాహనాలు పైకి ఎక్కి పరవశించి పోయారు. భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. శివసత్తులు బండ్ల ముందు శిగాలుగుతూ నృత్యాలు చేస్తూ, బోనాలు తీసే మహిళలు అమ్మవారికి వివిధ కళాత్మక కార్యక్రమాలు చేపట్టడం పలువురిని ఆకట్టుకున్నాయి. ఏడుపాయల భక్తులతో గుట్టలన్నీ నిండిపోయాయి. ఎటు చూసినా కిలోమీటర్ల మేర యాత్రికులు కనిపిస్తున్నారు. ఏడుపాయల చుట్టూ రాగాల కొండ, కోనలు, చిట్టడవి, మంజీరా నది పాయలు, మంజీర



సెలయేరు వన దుర్గాదేవి అమ్మవారు ఏర్పాటు చేసుకున్న ప్రకృతి రమణీయ దృశ్యాలు భక్తుల మనస్సులను దోచుకున్నాయి. ఆలయ ప్రాంతమంతా పూర్తి జనారణ్యంగా మారిపోయింది. మిద్దెలు, మేడలు, బంగళాలో ఉండే, పట్టణ, గ్రామీణ ప్రాంతం వాసులకు మోదుగు తంగేడు, వెదురు, చలవ చాపలు కుటీర సౌధాలుగా మారాయి. ఏ చెట్టు, గుట్ట ఏ వాహనం వంక చూసినా చుట్టూ జన సమూహమే. ఏడుపాయల మహానగరాన్ని తలపించింది. బండ్ల ఊరేగింపు సమయంలో జాతర ప్రాంగణంలో ఇసుక వేస్తే రాలనంత జనం కిటకిటలాడింది.

దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి ఏడుపాయల అమ్మవారి దర్శనానికి విచ్చేశారు పాలకమండలి సభ్యులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శాసనసభ్యులను ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ వనదుర్గ భవాని అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి మోహన్ రెడ్డి, చైర్మన్ బాల గౌడ్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. దుర్గామాత దర్శిచూకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

బక్కి వెంకటయ్యకు పూర్ణకుంభంతో స్వాగతం

అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా శనివారం నవదుర్గ అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. పాలకమండలి సభ్యులు ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అర్చకులు వేదమంత్రాలతో ఆ అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనదుర్గ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నానని తెలిపారు. జిల్లా పాలన యంత్రాంగం చేసిన ఏర్పాట్లు భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడి మైన్స్ జయరాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భగభగలు..

- మండుతున్న ఎండలు.. ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఉక్కపోతలు
- బయటకు వెళ్లేందుకు జంకుతున్న జనాలు
- అడుగంటిన భూగర్భజలాలు.. ఆరంభమైన నీటి కష్టాలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు



నవతెలంగాణ-మెదక్

వేసవి ఆరంభంలోనే భానుడి భగభగలు మొదలయ్యాయి. సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో గత వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఎండ వేడిమి, ఉక్కపోతలు ఎక్కువ అవుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. రోజూవారి పనుల్లో భాగంగా జనం బయటకెళ్లాలంటే మండుటెండలను చూసి జంకాల్సి వస్తుంది. వేసవి ఆరంభంలోనే ఎండ తీవ్రత ఇంతగా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో భానుడి ప్రతాపం ఏమేర ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎండవేడిమిని తట్టుకునేందుకు ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

మెదక్ జిల్లా ప్రజలు ప్రతి ఏడాది వేసవిలో అధిక ఉష్ణోగ్రతలతో అతలాకుతలమవుతున్నారు. గతంతో పోలిస్తే ఈ సారి ఆరంభంలోనే ఎండలు మండుతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పుల వలన జనం విలవిలలాడిపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాలంటే ఎండ దాటికి విలవిలలాడుతున్నారు. దీంతో ఆ సమయంలో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు చల్లధనాన్ని ఇచ్చే శీతల పానీయాలు, పండ్ల రసాలను తీసుకుంటున్నారు. అలాగే ఎండదెబ్బ తగులకుండా తలకు రక్షణగా టోపీలను, రుమాళ్లను చుట్టుకొని, గొడుగులను పట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులు, రైతులు వడ దెబ్బ తగులకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఆరంభమైన నీటి కష్టాలు

వేసవి ఆరంభంలోనే ఎండలు మండుతున్నాయి. ఈ సారి ఆశించిన స్థాయిలో వర్షాలు కురువకపోవడంతో చెరువులు, కుంటలు వట్టిపోయాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో నీటి మట్టం తగ్గిపోయింది. దీంతో బోర్లు నీళ్ల పోసే సామర్థ్యాన్ని కోల్పోతున్నాయి. సాగు నీరు లేకపోవడంతో పంటసాగు గతంతో పోలిస్తే ఈ సారి గణనీయంగా తగ్గిపోయింది. చెరువులు, కుంటల్లో చుక్క నీరు లేకపోవడంతో పశువులు దాహం తీర్చుకునేందుకు అల్లాడుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో ప్రజలకు నీటి కష్టాలు మొదలయ్యాయి. ఈ సారి తాగు, సాగు నీటికి గడ్డుకాలమేనని పలువురు చర్చించుకుంటున్నారు.

సీజనల్ వ్యాపారాలు షురూ

సీజనల్ వ్యాపారాలు ఊపందుకున్నాయి. వివిధ రకాల పండ్ల రసాలు, శీతల పానీయాలు, టోపీలు, గొడుగులు వంటి వ్యాపారాలు ఇప్పటికే ప్రధాన రహదారుల వెంట వెలిశాయి. ఎండదెబ్బ తగులకుండా ఉండేందుకు చల్లటి తాగు నీటి కోసం ఉపయోగించే మట్టి కుండలు, రంజన్ల విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. వేసవి తాపాన్ని తగ్గించేటువంటి కూలర్లు, ఏసీల కొనుగోళ్లు పెరుగుతున్నాయి.

అప్రమత్తత తప్పనిసరి

-డాక్టర్ పి. చంద్రశేఖర్, సూపరింటెండెంట్, మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి.



ఎండవేడిమి, వేడిగాలులు అత్యంత ప్రమాదకరమైనవి. వీటి వల్ల ఎండదెబ్బ తగిలి అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకపోవడం మంచిది. తప్పని సరిగా వెళ్లాల్సి వస్తే తలకు రక్షణగా టోపీలను, రుమాళ్ళను ధరించాలి. నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, వాటర్‌మిలన్, ఆరెంజ్, గ్రేప్స్ ఎక్కువగా తీసుకోవాలి. అవి శరీరంలో ఉన్న మినరల్స్‌ను తగ్గకుండా చేస్తుంది. ఫ్రిడ్జ్ వాటర్, శీతల పానీయాలు చల్లగా ఉన్నాయని తాగరాదు. ప్రతి పీహెచ్సీ సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. ముందుజాగ్రత్త చర్యలుగా చిన్నా పెద్దా తేడా లేకుండా ఓఆర్ఎస్ తాగాలి. ఎండదెబ్బ తగిలితే తల తిరగడం అలసట, విరోచనాలు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాంటి సమయంలో లక్షణాలను గమనించి ఎండదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడలో కూర్చోబెట్టి శరీరమంతా తడిగుడ్డతో తుడవాలి. ఆ తరువాత దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యుడిని సంప్రదించి చికిత్స చేయించాలి. నల్లటి బట్టలను ధరించకుండా వదులుగా ఉండే బట్టలను ధరించాలి. వేడిగాలులతో రాత్రి వేళలో ఎండదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎండదెబ్బ తగలడంతో కొందరు నిద్రలోనే చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. కాబట్టి వేసవిలో ఎండవేడిమి తగలకుండా తగు రక్షణ చర్యలు పాటించాలి.

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి అప్పుల పాలుచేసి రాష్ట్రాన్ని మొత్తం భ్రష్టు పట్టించారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి విమర్శించారు. శనివారం పెద్ద శంకరం పేటలోని ప్రియాంక కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చారన్నారు. గతంలో నారాయణఖేడ్ ఉప ఎన్నికలో మాజీ మంత్రి హరీష్ రావు ఈ ప్రాంతా నికి ఎన్నో అభివృద్ధి పనులకు హామీలు ఇచ్చారే కానీ పనులు మాత్రం చేపట్టలేదని విమర్శించారు. ఇప్పటికీ పెద్ద శంకరంపేట నుంచి నార్సింగి రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ నాయకులు ఎన్నో హామీలు ఇచ్చారని, వాటిని ఏమాత్రం నెరవేర్చలేదని పేర్కొన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుల నుంచి రాష్ట్రస్థాయి బీఆర్ఎస్ నాయకుల వరకు భూ కబ్జాలు రియల్ ఎస్టేట్‌ల రూపంలో అప్రజాస్వామికంగా ధనార్జనకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఎవరైనా బీఆర్ఎస్ నాయకులను ఎదిరిస్తే పోలీసులతో అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులకు దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌కు అనుకూలం గా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్, మాజీ సర్పంచులు అలుగుల సత్యనారాయణ, అంజిరెడ్డి , ఎంపిటిసి రాజు, నాయకులు రాజేందర్ గౌడ్, రాజా శేఖర్ రెడ్డి, ఆర్యన్, సంతోష్ కుమార్, జనార్దన్, దానం పల్లి నారా గౌడ్, దాచా సంగమేశ్వర్, సాయిలు, గంగారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శివరాత్రి వేడుకలు

నవతెలంగాణ-మనోహరాబాద్



మహా శివరాత్రి వేడుకలను భక్తులు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉపవాస దీక్షలను చేపట్టారు. రోజంతా ఉపవాస దీక్షలతో పాటు గ్రామాలలోని శివాలయాలకు భారీగా భక్తులు తరలివెళ్లి దైవనామస్మరణలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్ధరాత్రి సమయంలో శివాలయాలలో శివనామస్మరణతో అభిషేకాలు చేశారు. అనంతరం శనివారం ఉపవాస దీక్షల విరమణ చేపట్టారు. ఈ సందర్భంగా మనోహరాబాద్ మండలంలోని లింగారెడ్డిపేట గ్రామంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ జాతర ఉత్సవాలను నిర్వహించారు. జాతరకు వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు చేరుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పాలాట గ్రామంలోని శివాలయంలో ఉదయం ఊరేగింపు కార్యక్రమంతో పాటు రథోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలంతా దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే చెట్లగౌరారం గ్రామంలోని అత్యంత పురాతన చెల్మనాయ గుట్టపై వెలసిన శివాలయంలో పెద్దఎత్తున ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం సాయంత్రం బోనాలతో మొక్కులను తీర్చుకున్న భక్తులు దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, పల్లపు రమేష్, శ్రీహరిగౌడ్, నర్సయ్యలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
ఆదివారం | 10 మార్చి 2024 | www.navatelangana.com

బస్సు సౌకర్యం కల్పించాలి

- ఎస్ సి హాస్టల్లో నీటి సమస్య పరిష్కరించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ్ కుమార్



నవతెలంగాణ-చిన్నకోదూరు

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) చిన్నకోదూరు మండల కమిటీ సమావేశం మాచాపూర్ గ్రామంలో నిర్వచించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడుకొండం సంజీవ్ కుమార్ హాజరై మాట్లాడుతూ మాచాపూర్‌లో వందమంది విద్యార్థులు మండల కేంద్రమైన చిన్నకోదూరుకి, సిద్దిపేట జిల్లా కేంద్రానికి వచ్చి విద్యనభ్యసిస్తున్నారనీ, వాళ్లకి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడతున్నారనీ తక్షణమే మాచాపూర్ కి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు అదేవిధంగా చిన్నకోదూరు శివారులో ఉన్నటువంటి ఎస్సీ హాస్టల్లో స్నానాలకి, తాగడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రదీప్, ఉపాధ్యక్షులు రాకేష్, సంతోష్, సాయి, తరుణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉమామహేశ్వర పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-మర్కుక్:

మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గల ఉమామహేశ్వర పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం ప్రాతఃకాల పూజ, కళశస్థాపన, అగ్నిప్రతిష్ట, మూలమంత్ర హవనములు, రుద్ర హవనము. ప్రదోషకాల పూజ, సాయం ఔపాసనము, నందివాహన సేవ, హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉమామహేశ్వర స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్తా, పురోహితులు గుండంభట్ల వెంకట నర్సింహ శర్మ,తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ తెలిపారు. ఈ కల్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

కరెంట్ బిల్లు కోసం తిప్పుతుర్రు

- ఆన్ లైన్ నమోదులో అధికారుల నిర్లక్ష్యం
- కౌంటర్ల చుట్టూ తిరుగుతున్న ప్రజలు

నవతెలంగాణ-సిద్దిపేట

పథకాల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించింది. గ్రామాలలో, పట్టణంలోని ఆయా వార్డుల్లో ప్రజలు ప్రత్యేక దరఖాస్తు ఫామ్ లో వివరాలన్నీ నింపి , దానికి సంబంధించిన ఆధార్ కార్డు, ఇతర పత్రాలను జిరాక్స్ తో సహా అటాచ్ చేసి గతంలోనే కౌంటర్లలలో ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పథకాలు అమల్లోకి రాగా, ఈనెల ఒకటి నుండి 200 యూనిట్ల లోపు కాల్చినవారికి జీరో విద్యుత్ బిల్లులను అందజేయడం ప్రారంభించింది. ఈ పథకం కోసం దరఖాస్తులో ప్రజలు తాము అర్హులమని నింపి ఇచ్చారు. అంతేకాకుండా ఫిబ్రవరి నెల చివరి వారంలో విద్యుత్ శాఖ అధికారులు కూడా గ్రామాలలో, పట్టణంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వారి కోసం ఆధార్ కార్డు, ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తు రసీదు, విద్యుత్ బిల్లును, రేషన్ కార్డు జిరాక్స్ లను తీసుకొని వారు కూడా ఆన్లైన్లో నమోదు చేశారు. తీరా ఈ నెలలో విద్యుత్ బిల్లులు వచ్చినప్పుడు సుమారు 60 శాతం మందికి 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్నా వారికి జీరో బిల్లు రాలేదు. ప్రభుత్వం మరోసారి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇవ్వడంతో కౌంటర్ల వద్దకు భారీగా ప్రజలు తరలివస్తున్నారు. చాలామంది వృద్ధులు కౌంటర్ల వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు పడిగాపులు కాస్తున్నారు. ఆన్లైన్ నమోదులో నిర్లక్ష్యం మూలంగా కౌంటర్ ల చుట్టు తిరుగుతున్నామని, ఇప్పుడైనా తమకు పథకం అందించాలని ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా కొంతమంది ప్రజాపాలనలో దరఖాస్తు ఫారం లో నింపి ఇచ్చినప్పటికీ నాట్ అప్లైడ్ (దరఖాస్తు చేసుకోలేదు) అని ఆన్లైన్లో చూపిస్తున్నది. అధికారులు, సిబ్బంది ఇప్పటికైనా ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా చూడాలని ప్రజల కోరుతున్నారు.





కరెంటు బిల్లు కోసం వచ్చా...: దరిపల్లి ఎల్లవ్వ, సిద్దిపేట.

పైసల్ కట్టకుండా బిల్లు వస్తదట దానికోసం వచ్చాను. మొన్న కూడా రెండుసార్లు కరెంటు బిల్లు కోసం జిరాక్స్ లు ఇచ్చాను. కొంతమందికి ఉచిత బిల్లు వచ్చింది. నాకు రాలేదు. దానికోసమే జిరాక్స్ లు ఇచ్చేందుకు వచ్చాను. ఈసారైనా వస్తదో.. రాదో..

ముగిసిన ఉపవాస దీక్షలు

నవతెలంగాణ-నంగునూరు



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రెండోవ రోజు నంగునూరు మండలం వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులు చేపట్టిన ఉపవాస దీక్షలు ముగిసాయి. సిద్ధన్నపేట,బద్దిపడగ, అక్కెనపల్లి, ఖాతా తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలు విరమించారు.దేవాలయాల సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం రాత్రంతా శివ నామస్వరంతో పూజలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పురోహితులు, మాజీ, తాజా ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో తమ సత్తా చాటుతున్నారు

- సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు

నవతెలంగాణ-సిద్దిపేట



మహిళలు అన్ని రంగాలలో తమ సత్తా చాటుతున్నారని సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్ లో శనివారం మహిళ దినోత్సవ సంబరాలు నిర్వహించి, మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ నేటి కాలంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అన్నారు. మారుతున్న కాలంతో పాటు మహిళలు కూడా అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి చెందుతున్నారని, అతివలు ఎందులోనూ తక్కువ కాదంటూ తమ ప్రతిభను కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. పాఠశాలలో ఏడవ నుంచి పదవ తరగతి విద్యార్థులకు క్రికెట్ పోటీల సందర్భంగా పాఠశాలకు సంబంధించిన ప్రత్యేక జర్సీని మున్సిపల్ చైర్ పర్సన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి పల్లిలో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి సొంత ఖర్చులతో గ్రామంలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. మాజీ ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఈ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. గ్రామానికి స్వచ్ఛమైన తాగునీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన జైపాల్ రెడ్డిని అభినందించారు. అనంతరం గ్రామంలోని మల్లికార్జున స్వామి, కొండపోచమ్మ ఆలయాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేలూరు వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామక్రిష్టారెడ్డి, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షులు నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు తుమ్మ గణేష్, నాగరాజు,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయం వద్ద అన్నదానం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని నర్సన్నపేట మల్లికార్జున స్వామి ఆలయ వద్ద బూకల నారాయణ యాదవ్ కుమారుడు, బూకల శ్రీనివాస్ యాదవ్ అధ్వర్యంలో శనివారం అన్నదానం ఏర్పాటు చేశారు.అన్నదాన కార్యక్రమాన్ని మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, ఎంపీపీ తాండ పాండు గౌడ్,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాధవి రాజి రెడ్డి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసిల ఫోరం మండలాధ్యక్షులు రాజబోయిన కష్ణ యాదవ్, నాయకులు పూడెం రాంరెడ్డి, కొత్త శ్యాంసుందర్,మల్లేశం యాదవ్, గుప్త,నర్సింలు, శ్రీశైలం, వెంకటేష్, తదితరులున్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిపై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో కొన్నిచోట్ల ప్రజల అవసరాల కోసం విద్యుత్ స్తంభాలను బిగించాలని నర్సారెడ్డి దృష్టికి తీసుకుపోయినట్లు ఆయన తెలిపారు. దీంతో స్పందించి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నాటికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రజా అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు సమకూర్చామని ఆయన అన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మున్సిపల్ పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన చెప్పారు. మున్సిపల్ పల్లి 20 వార్డుల్లో ఉన్న వివిధ ప్రాంతాలకు న్యాయం చేయాలని మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. అన్ని వార్డులో విద్యుత్ స్తంభాలను బిగిస్తున్నమన్నారు.

కొండపాక కేజీబీవీలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం లో కేజీబీవీ లో సిద్దిపేట నెహ్రూ యువ కేంద్రం అధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నారీశక్తి ఫిట్ నెస్ పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థినిలు మానవ హారం నిర్వహించారు. కార్యక్రమం లో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గౌతమి ఉపాధ్యయుల బృందం, నెహ్రూ కేంద్ర వాలంటీర్ నర్సిములు,ప్రవీణ్ పాల్గొన్నారు. అనంతరం నారీ శక్తి ఫిట్‌నెస్ రన్ లో పాల్గొన్న ఉపాధ్యాయినీలకు బహుమతులు అందజేశారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- జనగామ డిసిసి అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జనగామ డిసిసి అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని సలాక్ పూర్ మర్మముల గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ లో మంజూరైన సిసి రోడ్లకు అంగన్వాడి భవనంకు శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాటాడుతూ. .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పేద ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గారెంటీలు అమలు చేసిందని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సమృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని ఆయన తెలిపారు. జనగామ నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి, మహేందర్, పరుశరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు బందారం శ్రీను, కత్తుల భూపాల్ రెడ్డి, ఎర్ర మల్లేశం, ఎర్ర భాస్కర్, ఏడాకుల బాల్ రెడ్డి , రాజు, స్వామి, గాలయ్య, దేవ దానం, పాల్గొన్నారు.

నిజాయితీగా పనిచేస్తేనే పార్టీలో గుర్తింపు

- కదనభేరి సన్నహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి
- మండలంలో ముగ్గురివల్లే కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ
- పార్టీకి వెన్నుదన్నుగా నిలిచే కార్యకర్తలే కావాలని సూచన
- కాంగ్రెస్ వైపల్యాలను ఎండగట్టడంలో బీఆర్ఎస్ విఫలమైందని అసహనం
- తక్కువ సమయంలో ప్రజావ్యతిరేకతను ఎమ్మెల్యే కూడట్టుకున్నాడని ఆరోపణ

నవతెలంగాణ-బెజ్జంకి

నిజాయితీగా పనిచేసే వారు పనిచేయండి.. నమ్మకంగా ఉండేవారు నమ్మకంగా ఉండండి.. వీలుకాని వారు పార్టీకి పనిచేసిన వారిని చెడగొట్ట వద్దని..పార్టీకి నిజాయతీగా పనిచేస్తేనే అన్ని విధాలుగా గుర్తింపు ఉంటుందని మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సూచించారు.శనివారం మండల కేంద్రంలోని సత్యార్జునా గార్డెన్ యందు బీఆర్ఎస్ రాష్ట్రాధ్యక్షుడు కేసీఆర్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన కదనభేరి సన్నహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండలాభివృద్ధికి శాయశక్తుల కృషి చేశామన్నారు.మండలంలో కనీస ఆదరణ లేని సమయంలో ఇద్దరు,ముగ్గురు పార్టీ శ్రేణులు సోషల్ మీడియా ద్వార బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టి నేడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి సుమారు నాలుగు వేల మెజారిటీ ఓట్లు సాధించిపెట్టారని వాపోయారు. గతంలో సుమారు రూ.5.32 కోట్ల నిధులను మండలంలోని అయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని..అభివృద్ధి పనులను రద్దు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బీఆర్ఎస్ శ్రేణులు విఫలమయ్యారని అసహనం వ్యక్తం చేశారు.పార్టీలో కొనసాగుతూ పార్టీకి నమ్మకద్రోహం చేసే వారుగా పనిచేయవద్దని.. పార్టీకి వెన్నుదన్నుగా నిలిచే కార్యకర్తలే కావాలని సూచించారు.ఇప్పటికైనా కార్యకర్తలు పార్టీ కోసం సమిష్టిగా పని చేసి కుల సంఘాలు,మహిళ సంఘాల సభ్యులతో సంఘటితమై రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎన్నికకు కష్టపడి పని చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల బీఆర్ఎస్ నాయకులు,అయా గ్రామాల కార్యకర్తలు హాజరయ్యారు.



తక్కువ సమయంలో ఎమ్మెల్యేకు ప్రజా వ్యతిరేకత..

అతి తక్కువ సమయంలో ఈ వ్యక్తికి ఓట్లేందుకు వేశామనే ప్రజావ్యతిరేకతను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కూడగట్టుకున్నాడని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎద్దేవా చేశారు.ఎంపీ బండి సంజయ్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధేమి లేదని ఆరోపించారు.

వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మర్కుక్

యువత చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గాన్ని ఎంచుకుని పయనించాలని మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి,ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు.శనివారం మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఎర్రవల్లి అధ్వర్యంలో తలపెట్టిన జిల్లా స్థాయి వాలిబాల్ పోటిలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలలో గెలుపు ఓటములు సహజమని ,ఓటమి గెలుపుకు నాంది అని,ఆటలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్య బిక్షపతి, పాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు కృష్ణ, గజ్వెల్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ చెన్రాజ్ పాండరి, బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షులు వెంకట్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చిన్న రెడ్డి,గీసు మల్లేశం, స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చింతకాయల స్వామి,క్లబ్ సభ్యులు కుంట సత్యం, చేవెళ్ల కరుణాకర్, భాస్కర్, కృష్ణ, కుంట కర్ణాకర్, తొలిచుక్క నవీన్, కూర రాజు, చెనరాజ్ కరుణాకర్, నారని శ్రీధర్, చెన్రాజ్ వెంకటేష్, ప్రభాకర్, శ్రీకాంత్, శేఖర్, చెనరాజ్ అబిలాష్, కృష్ణ, శేఖర్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు , తదితరులున్నారు.



చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-వర్గల్



చేపల వేటకు వెళ్ళి ఓ వ్యక్తి మతి చెందిన సంఘటన మండలంలోని తునికి ఖల్సా గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. తునికి ఖల్సా గ్రామానికి చెందిన మన్నే కిష్టయ్య (50) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో నుండి బయల్దేరాడు. రాత్రి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు వ్యవసాయ పొలంలో, గ్రామ పరిసర ప్రాంతంలో వెతికారు . ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. శనివారం రోజున ఉదయం కిష్టయ్యకు సంబందించిన బట్టలు గ్రామ శివారులోని తపాలగాన్ చెరువు ఒడ్డున ఉన్నట్లు స్థానికులు చెప్పడంతో. కుటుంబసభ్యులు చెరువు వద్దకు వెళ్ళి చూడగా కిష్టయ్య మృతదేహం చెరువులో నీటిపై తేలుతూ కనిపించింది. కిష్టయ్య చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు చేపల వల కాళ్లకు చుట్టుకోవడంతో నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య అనసూయ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్సై శివకుమార్ తెలిపారు.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- పయనీర్ సీడ్ కంపెనీ టి ఎస్ ఎం భీమ్ రెడ్డి
- బుస్సాపూర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

నేటి సమాజంలో మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మరక్షణకు ఆయుధంగా ఉపయోగపడుతుందని పయనీర్ సీడ్ కంపెనీ టిఎస్ఎమ్ భీమ్ రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో సర్పంచ్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ రెడ్డి మాట్లాడుతూ స్త్రీ అనే పదానికి సృష్టి కి మూలం. మహిళలు లేని సమాజం నిర్వేచితం. ప్రతి పనిలో మహిళా భాగస్వామ్యంతో దేశం ఆర్థిక అభివృద్ధి చెందుతుందని గ్రామీణ ప్రాంత మహిళలు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీని ఉపయోగించుకొని అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్, మద్దూరి నరేష్, సి ఎ లు బాలమణి, శ్వేత, అంగన్వాడి టీచర్ కవిత, ఆశ వర్కర్ రధా, కంపెనీ డిస్ట్రిబ్యూటర్ ఐలా రెడ్డి, వివో లీడర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో అన్నదానం

- మానవసేవే మాధవసేవ

నవతెలంగాణ-మిరు దొడ్డి



మహాశివరాత్రి పురస్కరించుకొని మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన దాత గుర్రప్ప గారి శేషు, కార్యనిర్వాహకుడు సారా ప్రకాష్ ల ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ చేయడంలో ఎంతో సంతృప్తిగా ఉంటుందని వారు అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య, గుర్రప్ప గారి ప్రవీణ్ కుమార్ ప్రతాప్ ,మధు ,ప్రసాద్, శ్రీకాంత్, రాజు ,నిఖిల్, నిరుటి రాజు , శేఖర్ అనిల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

వసతి గృహాలకు డైట్ బిల్లులను ప్రభుత్వం ఆమోదించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్

నవతెలంగాణ-సిద్దిపేట: సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, వసతి గృహాలకు ఖజానా నుండి రావాల్సిన డైట్ బిల్లులను రాష్ట ప్రభుత్వం ఆమోదించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సిద్దిపేట లోని ఎడ్ల గురువారెడ్డి భవన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 15 నుండి మార్చ్ 7 వరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ వసతి గృహాల సందర్శన నిర్వహించడం జరిగిందని , సందర్శన లో భాగంగా విద్యార్థులతో, వసతి గృహ సంక్షేమ అధికారులతో మాట్లా డి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సి వసతి గృహాలకు సుమారుగా 3 కోట్ల 10 లక్షల రూపాయలు, బీసీ వసతి గృహా లకు 1 కోటి 80 లక్షల రూపాయలు, ఎస్టీ వసతి గృహాలకు 50లక్షల 67వేల 260 రూపాయలు గత సంవత్సరం జులై నుండి నుండి 2024 ఫిబ్రవరి వరకు రావా ల్సి ఉండగా ఎస్సి, ఎస్టీ,బీసీ సంక్షేమ శాఖల నుండి ప్రభుత్వ ఖజానా ను బడ్జెట్ విడుదల చేసారని, రాష్ట ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఖజానా నుండి బడ్జెట్ ను ఆమోదించాలని, సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిట్యాల శేఖర్, నాయకులు సిద్దుల సుమన్ పాల్గొన్నారు.



మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం..

- మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న ఎంపీ ఓ, తదితరులు..

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి లోని అంగన్వాడీ టీచర్స్, ఏ ఎన్ ఎం, ఆశా వర్కర్స్ మరియు గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిని గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ శ్రీనివాసరావు మరియు పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పురుషులతో పాటు సమానంగా మహిళలు పనిలో నిమగ్నం అవుతున్నారని అన్నారు. ఇంకా కొన్నిచోట్ల మహిళలు అణిచివేతకు గురవుతున్నారని పెరుగుతున్న నాగరిక సమాజంలో ఇటువంటి సంఘటనలు దురదృష్టకరమని అన్నారు. మహిళ ఉద్యోగులందరికీ మరియు గ్రామ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ కనకమల్లయ్య పాల్గొన్నారు.

కాశీ లింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

- మొదటి హుండి లెక్కింపు రూ.36,676

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలోని కాశీ లింగేశ్వర స్వామి ఆలయ హుండి లెక్కింపు శనివారం నిర్వహించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.ఆలయ అవరణం వద్ద నిర్వహించిన మొదటి హుండి లెక్కింపులో సుమారు రూ.36,676 ఆదాయం సమకూరినట్లు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు తెలిపారు.

బీరయ్య యాదవ్‌కే మెదక్ ఎంపీ టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-దుబ్బాక

బీఆర్ఎస్ మెదక్ ఎంపీ టికెట్ ను తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరయ్య యాదవ్ కే ఇవ్వాలని మండల గొల్ల కురుమ యాదవ సంఘం నాయకులు బైకరి పర్శరాములు కోరారు. శనివారం దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేటలో వారు మాట్లాడారు. బీరయ్య యాదవ్ బీసీ హక్కుల కోసం,సారాయి వ్యతిరేక ఉద్యమంలోనూ పోరాడిన నాయకుడని, సమాజ్ వాదీ పార్టీ నుండి ఎంపీ గాను పోటీ చేశారని గుర్తు చేశారు.2001లో బీఆర్ఎస్ లో చేరిన నాటినుండి తెలంగాణ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించేదాకా ఉద్యమంలోనూ బీరయ్య యాదవ్ కీలక పాత్ర వహించాడన్నారు.మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో ఉంటూ ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కషి చేశాడని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీకి బీరయ్య యాదవ్ చేసిన సేవలను బీఆర్ఎస్ అధిష్టానం గుర్తించాలన్నారు. బీరయ్య యాదవ్ కు ఎంపీ టికెట్ ను కేటాయిస్తే ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకుని కెసిఆర్ కు బహుమతిగా ఇస్తామని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీరయ్య యాదవ్ కు మెదక్ ఎంపీ టికెట్ ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు.మొగుళ్ల ఎల్లం యాదవ్,మల్లేష్ యాదవ్,మల్లయ్య యాదవ్,గడ్డపురం ఎల్లయ్య యాదవ్ పలువురున్నారు.



రుద్రేశ్వరాలయంలో సహస్ర ఘటాభిషేకం



నవతెలంగాణ-కొండపాక

కొండపాక లోని రుద్రేశ్వరాలయంలో వార్షిక బ్ర హ్మోత్సవాల్లో భాగంగా శనివారం సహస్ర ఘటాభి షేకం నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సవాల మధ్య రుద్రేశ్వరునికి సహస్ర ఘటాభిషేకం జరిపారు. మూడు రోజులపాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం ఆశీర్వచనం అన్నదానం నిర్వహించారు కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ అనంతుల శ్యామ్మోహన్ ప్రతినిధులు రేణికింది బాలయ్య రామకృష్ణారెడ్డి, బుక్క శ్రీనివాస్, పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా మల్లికార్జున స్వామి కల్యాణం

నవతెలంగాణ-మర్కుక్:

మండల పరిధిలోని చేబర్తి నర్సన్నపేట గ్రామాల మధ్యలో గల మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణ నిర్వహించారు. ఉదయం స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించి అగ్నిగుం డాలు తొక్కారు. భక్తులకు ఉత్సవాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నర్సింలు, కనకయ్య, భూకల మల్లేశం, భూకల లింగం,పర్వతాలు, రాజు ఒగ్గు కళాకారులు గ్రామస్తులు తదితరులున్నారు.



5

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 10 మార్చి 2024 | www.navatelangana.com

తునికిల తండాలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



నవ తెలంగాణ కంది

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మొట్ట మొదటి సారిగా నవ భారత నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం బంజారా ఎంప్లాయిస్ తునికిల తాండ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంగం సంగారెడ్డి జిల్లా కమిటీ సౌజన్యంతో నిర్వహించారు. తాండ అధ్యక్షులు వాలయనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హైకోర్టు న్యాయవాది బహుజన మేధావి డాక్టర్ కదిరే కృష్ణ హాజరై మాట్లాడుతూ బాబా సాహెబ్ ఇచ్చిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందరు చట్టం ముందు సామానులేనన్నారు. అంబేద్కర్ కంటే ముందు దేశానికి చైతన్యం ఇచ్చిన వ్యక్తి జ్యోతిరావు పూలె అన్నారు.ఈ కార్యక్రమంలో పులిమమిడి రాజు, వెంకట్, రాజు రాథోడ్, ముకిం, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలి



ఆర్ఎస్ ప్రవీణ్‌ను కోరిన బీరయ్య యాదవ్

నవ తెలంగాణ-సంగారెడ్డి

గత 30 ఏళ్లుగా దళిత బడుగు బలహీన వర్గాల, బీసీల, మైనారిటీ సంక్షేమం కోసం పోరాటం చేస్తున్నానని ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ బీ.ఎస్.పి అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌ను బీరయ్య యాదవ్ కోరారు. ప్రవీణ్ కుమార్ సానుకూలంగా స్పందించి మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారని బీరయ్య యాదవ్ తెలిపారు. సానుకూలంగా స్పందించి మద్దతు ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలను ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి చర్చించారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం కేసీఆర్, ప్రవీణ్ కుమార్ పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు.

పురుషులతో సమానంగా స్త్రీలు

జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ

ఆడవారి విజయం వెనకాల మగవారు

మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల

పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నవ తెలంగాణ-సిద్దిపేట

పురుషులతో సమానంగా స్త్రీలు ఉన్నప్పుడే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా ఉండాలని అప్పుడే తన కుటుంబాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుకుంటుందన్నారు. ఒక గంట సేపైనా తమ ఆరోగ్యం కోసం కేటాయించుకోవాలని సూచించారు. జిల్లా ఏర్పాటు మూలంగానే తాను మొదటి జడ్పీ చైర్ పర్సన్‌గా అవకాశం వచ్చిందన్నారు. ఉద్యోగ మహిళలు రెండు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబాన్ని, ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ఆడవారి విజయం వెనక మగవారు ఉంటారని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల అన్నారు. ఎక్కడ మహిళలు పూజించబడతారో అక్కడ దేవతలు తిరుగుతారని నమ్మే భారతదేశంలో మనం పుట్టడం సంతోషం అన్నారు. పిఆర్‌టియు బాధ్యులు శశిధర్ శర్మ, ఇంద్రసేనారెడ్డి, విజయలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం అనేక జి ఒ లను తెచ్చిన ఘనత పిఆర్‌టియుకే దక్కిందన్నారు. సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళా ఉపాధ్యాయురాలుకి ఎమ్మెల్సీ కూర రగోతంరెడ్డి గిఫ్టలను అందించారు. ఈ మధ్యనే ఐదు ఉద్యోగాలను సాధించిన మృణాళిని ని పిఆర్టియు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతినిధులను పి ఆర్ టి యు వారు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగా రగోతం రెడ్డి, పి ఆర్ టి యు ప్రతినిధులు రజిత, వెంకటరాజ్యం, సురేందర్ రెడ్డి, ముక్తేశ్వరి, సుజాత , రమ, మాలతి, మాధవి, అరవింద, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



నవతెలంగాణ -పట్నల్లి

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని మంత్రి దామోదర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పోలిటి బ్యూరో సభ్యుడు పి నారాయణ హార్థిక సహకారముతో స్థాపించిన చలివేంద్రాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఆయన వెంట ముదిరాజు మండల అధ్యక్షుడు బాగయ్య, శ్రీశైలం.కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలి



నవ తెలంగాణ-రాయపోల్

రక్తదానం మహాదానం అన్ని దానాలలోకెల్లా రక్త దానం చాల గొప్పది. ప్రాణాలు కోల్పోయే స్థితి నుండి ఎంతోమంది ప్రాణాలను రక్షించవచ్చు. రక్తదానం చేయడంవల్ల కొత్త జీవితాన్ని ప్రసాదించవచ్చు.ఈ మాటలకు ఆదర్శంగా నిలిచారు బీఆర్ఎస్ నాయకులు సందీప్ రెడ్డి. శనివారం లక్ష్మక్క పల్లి ఆర్విఎం ఆస్పత్రిలో ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉన్నదని వచ్చిన సమాచారానికి స్పందించి వెంటనే ఆస్పత్రికి వెళ్లి సందీప్ రెడ్డి రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఏ ప్రాంతంలోనైనా కులమత బేధాలు లేకుండా ఎవరికైనా సరే అత్యవసర సమయంలో రక్తం అవసరం అనే సమాచారం తెలిస్తే రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ఓ మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలియగానే వెంటనే ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చాలామంది రక్తదానం చేయడం వలన అనారోగ్యానికి గురవుతామని అపోహ పడతారని దీనివల్ల రక్తదానం చేయడానికి ముందుకు రాలేకపోతున్నారు. కానీ వాస్తవానికి రక్తం దానం చేయడం వలన ఎలాంటి అనారోగ్యానికి గురికామన్నారు. మన శరీరంలో ఉండే పాత రక్త కణాలు తొలగిపోయి కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయని వాటి ద్వారా ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఎంతో మంది ప్రాణాలు రక్షించడానికి వీలుంటుందని అలా మన ద్వారా రక్తాన్ని స్వీకరించిన వారు కోలుకొని వారి ముఖములో వ్యక్తం చేసే సంతోషం గొప్ప వరంలాంటిదన్నారు.

అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం



నవ తెలంగాణ-రాయపోల్

మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో దేవాలయాలలో ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రతి సంవత్సరం లాగే నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయాలను విద్యుత్‌కాంతి దీపాలతో రంగురంగులతో సుందరంగా వైభవంగా తీర్చిదిద్దారు. రాయపోల్ మండల కేంద్రంలో ఉమా పార్థీశ్వరాలయం శుక్రవారం సాయంత్రం శివపార్వతుల కల్యాయాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామారం గ్రామంలో మహా దేవాలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు చేశారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలు శనివారం రుద్ర హెూమం, తదుపరి శివ కళ్యాణం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం వేదపండితులు మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం వద్ద జాతర జరిగింది. కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలలో రాయపోల్, రామారం, గొల్లపల్లి, ఉదయపూర్ చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ కేతకి సంగమేశ్వర స్వామికి బండ్ల ఊరేగింపు



నవతెలంగాణ జోగిపేట

ఆందోల్ నేరేడు గుంట గ్రామంలో శనివారం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామికి బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గత 16 సంవత్సరాల నుండి పట్లోళ్ల రాజు ఆధ్వర్యంలో కుల సంఘాల నుండి ఒక్కొక్క బండి ఊరేగింపు నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందులత విర్ మల్లప్ప, ఎంపీటీసీ కృష్ణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, గ్రామ మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, రైతు వేదిక వీరేశం గుప్తా, ఉసిరిక పల్లి వీరేశం, మాజీ సర్పంచ్ దొడ్డేళ్ల కిష్టయ్య, శ్రీధర్ రెడ్డి, వార్డ్ మెంబర్ కృష్ణ, గ్రామ ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

బెక్కల్ రామలింగేశ్వర బ్రహ్మోత్సవాల్లో పెద్దపట్నం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి ఆలయంలో ఒగ్గు పూజారులు పెద్ద పట్నం వేసి మల్లన్న కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చొప్పరి మల్లేశం, పూజారి భద్రప్ప, ఒగ్గు పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయి


మున్సిపల్ చైర్మన్ రజిత, ఎస్సై మహేష్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కబడ్డీ క్రీడా పోటీలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించి ఏకాగ్రతతో చదువుకోవడానికి తోడ్పడతాయని మున్సిపల్ చైర్మన్ రజిత, హుస్నాబాద్ ఎస్సై మహేష్ అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని పోతారం (ఎస్) గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను మున్సిపల్ చైర్మన్ రజిత, ఎస్సై మహేష్, టిపిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిఏటా కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, కెడం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి



నవ తెలంగాణ-మిరు దొడ్డి

అనారోగ్య సమస్య వల్ల జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం మోతె గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు గ్రామస్తులు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పిల్లి భూపతి గత రెండు సంవత్సరాల నుంచి నరాల బలహీనతతో భయపడుతూ ఉన్నాడు. కుటుంబ పోసిన చేయలేక ఆరోగ్య సమస్యలు పరిష్కారం కాక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య పద్మ కుమారుడు అజయ్‌లు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు కోరారు.

కస్తూర్బాలో నారి శక్తి ఫిట్నెస్ రన్



నవ తెలంగాణ- దుబ్బాక

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయం లో "నారిశక్తి ఫిట్నెస్ రన్" నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ స్వాతి తెలిపారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారని, ఒకే సమయంలో అటు కుటుంబాన్ని, ఇటు పనిని చూసుకోవడంలో మహిళలకు మించిన స్ఫూర్తిదాయకులు మరెవరు లేరన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి రంజిత్ రెడ్డి, అకాడమిక్ మేనిటరీ అధికారి భాస్కర్, కిరణ్ కుమార్, రామసేన యూత్ బాధ్యులు బాయికాడి లక్ష్మణ్, కమ్మ శ్రీనివాస్, కస్తూర్బా విద్యాలయ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

11న ఎన్ఆర్ఈజీఎస్ ఓపెన్ ఫోరం

నవతెలంగాణ -నంగునూరు

ఎన్ఆర్ఈజీఎస్ 2022-2023 సంవత్సరం మండల స్థాయి సామాజిక తనిఖీలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 11న ఓపెన్ ఫోరం కార్యక్రమం చేపట్టనున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్‌కు సంబంధించిన అధికారులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

ఉమామహేశ్వరాలయంలో అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ- దుబ్బాక

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శనివారం మండల పరిధిలోని రామక్కపేటలో గల ఉమామహేశ్వర ఆలయంలో అన్నప్రసాద వితరణ చేసినట్లు పీఏసీఎస్ డైరెక్టర్ గజభింకార్ బాలరాజు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాల అనంతరం అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందన్నారు. మహిమాన్విత చరిత్ర కలిగిన ఈ ఆలయానికి పునర్వైభవం తెచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఆలయ అభివృద్ధికి, అన్న ప్రసాద వితరణకు సహకరించిన దాతలకు, భజనమండలి సభ్యులకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

జోగిపేట పోలీస్ స్టేషన్లో మహిళా హెూంగార్డును సన్మానించిన ఎస్ఐ



నవతెలంగాణ -జోగిపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జోగిపేట పట్టణ పోలీస్ స్టేషన్లో మహిళా హెూంగార్డ్ గా పనిచేస్తున్న సునీతను జోగిపేట ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని ఆయన సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గౌస్, సిబ్బంది శ్రీనివాస్, సంజీవ్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నరేష్ మాస్టర్ కు ప్రశంసలు



నవతెలంగాణ -జిన్నారం

రొయ్యపల్లికి చెందిన మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్ కుంగ్ ఫూ మాస్టర్ బెస్త నరేష్, విద్యార్థుల బృందాన్ని దుండిగల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకరయ్య, ఎస్సైల బృందం రాజేష్, శేఖర్, రామ్మోహన్ ,ఈశ్వర్, కుమారస్వామిలు అభినందించారు. ఇటీవల హైదరాబాద్‌లో న్యూ డ్రాగన్ ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 2024 కరాటే పోటీలలో గాగిల్లాపూర్ ,దిండిగల్ కు సంబంధించిన విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరచిన నేపథ్యంలో సర్టిఫికెట్స్ మెడల్స్ తో ట్రైనర్ నరేష్, విద్యార్థుల బృందాన్ని వారు ప్రశంసించారు.

......

బహుజన ఉద్యమ ద్రోహి ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్

కేసీఆర్ చీకటి, రహస్య ఏజెంట్

బీఎస్పీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అలిగే జీవన్



నవతెలంగాణ -నారాయణపేట రూరల్

బహుజన ఉద్యమ ద్రోహి, కేసీఆర్ చీకటి రహస్య ఏజెంట్ ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ అని బీఎస్పీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సంగారెడ్డి, న్యాయవాది అలిగే జీవన్ తీవ్రంగా విమర్శించారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో అయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్, ప్రవీణ్ కుమార్ చీకటి, రహస్య మిత్రులని, ప్రవీణ్ తెలంగాణ రాష్ట్రములో ఉన్న బహుజనులను మోస చేసిన ద్రోహి, బహుజన వాదం ముసుగులో మేక వన్నె వేషాలు వేసుకున్న వ్యక్తి అని అన్నారు. కేసీఆర్ ను ఈ ప్రపంచం లో ఎవరు తిట్టానంత తిట్టి మళ్ళీ కేసీఆర్ తో పొత్తు పెట్టుకోవడం అంటే ప్రవీణ్ ఊసరవెల్లి రంగును ప్రజలందరూ గమనించాలని అన్నారు. ఇతనిని గ్రామాల్లో కి రాకుండా చెప్పులతో కొట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అలిగే జీవన్ డాక్టర్ విశారధన్ మహారాజ్ నాయకత్వం లో ధర్మ సమాజ్ పార్టీ, నారాయణఖేడ్ నియోజకవర్గ బాధ్యులు గా పని చేస్తున్నారు.

సురేష్ శెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మేటి నాథన్ దానీ



నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్

జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సురేష్ కుమార్ శెట్కర్ పేరుని ప్రకటించడం పట్ల యువజన కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది మేటి నాథన్ డానీ హర్షం చేశారు. విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడానికి క్రియాశీల పాత్ర వహించిన ఉద్యమస్ఫూరి గల కాంగ్రెస్ సీనియర్ నాయకులూ సురేష్ కుమార్ శెట్కర్ అని అన్నారు. ప్రశ్నించి మాట్లాడగల ఉద్యమస్ఫూర్తి గల నాయకులూ సురేష్ కుమార్ శెట్కర్ జహీరాబాద్ పార్లమెంట్ నుండి ఎంపీగా గెలవడం ఎంతగానో అవసరమన్నారు.

మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా కోన ఈశ్వరి రెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా కోన ఈశ్వరి రెడ్డి నియమితు లయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో గత పది సంవత్సరాల నుండి అంకితభావంతో పనిచేస్తూ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా చేస్తూ పార్టీ బలోపేతానికి ఎంతో కషి చేశానని తెలిపారు. ఇకపై రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి మహిళా మోర్చా కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు.నాపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి, తనకు సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

మల్లన్న ఆలయాన్ని దర్శించుకున్న ఎస్ఐ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని నర్సన్నపేట గ్రామ శివారులో గల మల్లికార్జున స్వామి ఆలయాన్ని మర్కుక్ ఎస్ఐ చల్ల మదుకర్ రెడ్డి శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఎస్ఐని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, నాయకులు బూకల శ్రీనివాస్ యాదవ్, మల్లేశం యాదవ్,నర్సింలు యాదవ్,ఐలయ్య యాదవ్,శ్రీశైలం యాదవ్,వెంకటేష్ యాదవ్,తదితరులున్నారు.

టీఎంసీ నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ - చిన్నకోదూరు : అనంతగిరి రిజర్వాయర్ నుంచి రంగనాయక సాగర్ రిజర్వాయర్ లోకి 1 టీఎంసీని నీటిని ఎత్తిపోసినట్లయితే పంటలు ఎండకుండా పండుతాయని చిన్నకోదూరు ఎంపిపి కూర మాణిక్య రెడ్డి అన్నారు. చిన్నకోదూరు మండల కేంద్రము లోని ఎంపీపీ చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాణిక్య రెడ్డి మాట్లాడుతూ... మిడ్ మానేర్ లో నీరు ఉన్నప్పటికీ అనంతగిరి రిజర్వాయర్ లోకి నీటిని ఎందుకు పంపింగ్ చేయడం లేదని ప్రశ్నించారు. 1 టీఎంసీ నీటిని విడుదల చేయకుంటే పది రోజుల్లో రైతుల పక్షాన నిలబడి ధర్నా చేస్తామని తెలిపారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోయిందని చెప్పి ప్రభుత్వం మీద బురదల్లే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం రంగనాయక సాగర్ రిజర్వాయర్ లో ఉన్న 1.5 టిఎంసి నీరు యాసంగి సాగుకు సరిపోవని అన్నారు. రైతుల ఆవేదనను గుర్తించి ముఖ్యమంత్రి ఇప్పటికైనా 1 టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

గజ్వేల్ లో ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఏసీపీ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శనివారం సుమారు 200 మంది పోలీసులతో మూడు కిలోమీటర్లు ఫ్లగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్ తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఈ ఫ్లాగ్ మార్చి నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోగజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్,తదితరులు పాల్గొన్నారు.